# CLASS - 4

## SEMESTER - 1


| S. No. | SUBJECT | Page No. |
|---|---|---|
| 1. | తెలుగు వికాసం - 4 | 1 - 56 |
| 2. | ENGLISH - BLOSSOMS - 4 | 57 - 122 |



© Government of Andhra Pradesh, Amaravati



*First Published 2020*

*New Impression - 2021, 2022, 2023, 2024, 2025, 2026*



**DISCLAIMER**

Any form of copying of the content, information and illustrations from this textbook is a punishable offence.

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published. Without a similar condition including this condition being imposed on the subsequent purchaser. The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.



This book has been printed on 70 GSM, SS Maplitho, Title Page 220 GSM, White Artcard.

**Published by Samagra Shiksha & SCERT - Government of Andhra Pradesh, Amaravati.**





AP SCERT

https://amaravathiteacher.com

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి



AP SCERT

Printed in India
at the A.P. Govt., Textbook Press,
Amaravati, Andhra Pradesh.



https://amaravathiteacher.com

# వందేమాతరం



వందేమాతరం!
సుజలాం సుఫలాం మలయజ శీతలాం,
సస్యశ్యామలాం మాతరం!
వందేమాతరం!

శుభ్రజ్యోత్స్న పులకితయామినీం,
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం,
సుఖదాం వరదాం మాతరం!
వందేమాతరం!


– బంకించంద్ర ఛటర్జీ

# Vande Mataram

**Vande Mataram!**
**Sujalam, suphalam, malayaja shitalam,**
**Shasyashyamalam, Mataram!**
**Vande Mataram!**
**Shubhrajyotsna pulakitayaminim,**
**Phullakusumita drumadala shobhinim,**
**Suhasinim sumadhura bhashinim,**
**Sukhadam varadam, Mataram!**
**Vande Mataram, Vande Mataram!**

AP SCERT

## జాతీయ జెండా రూపకర్త



పింగళి వెంకయ్యగారు 1876 ఆగస్టు 2న కృష్ణా జిల్లాలోని భట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశానికి తగిన జాతీయ జెండా అవసరాన్ని గుర్తించిన పింగళి వెంకయ్య గారు అనేక నమూనాలను రూపొందించారు. 1921లో విజయవాడలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మహాత్మా గాంధీజీకి ఆయన జెండా నమూనాను సమర్పించారు. గాంధీజీ సూచనల మేరకు జెండాలో మార్పులు చేసి, త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు.



https://amaravathiteacher.com

# Our National Anthem | జాతీయ గీతం

Jana-gana-mana-adhinayaka jaya he
Bharata-bhagya-vidhata
Panjaba-Sindhu-Gujarata-Maratha
Dravida-Utkala-Banga
Vindhya-Himachala-Yamuna-Ganga
uchchala-jaladhi-taranga
Tava Subha name jage,
tava subha asisa mage,
gahe tava jaya-gatha.
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he, Jaya he, Jaya he,
jaya jaya jaya jaya he.

- Rabindranath Tagore

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

– రవీంద్రనాథ్ ఠాగూర్

# Pledge | ప్రతిజ్ఞ

"India is my country. All Indians are my brothers and sisters.
I love my country and I am proud of its rich and varied heritage.

I shall always strive to be worthy of it.

I shall give my parents, teachers and all elders respect,
and treat everyone with courtesy. I shall be kind to animals.

To my country and my people, I pledge my devotion.
In their well-being and prosperity alone lies my happiness."

- Pydimarri Venkata Subba Rao

"భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం."

– పైడిమర్రి వెంకట సుబ్బారావు



AP SCERT

https://amaravathiteacher.com


## NEP-2020 మరియు NCF-SE-2023లో భాషా విద్య దృష్టికోణం

భాషావిద్య పిల్లల మేధస్సు, భావప్రకటన, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి మౌలిక ఆధారం. భాష ద్వారా పిల్లలు వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను అలవర్చుకొని తమ ఆలోచనలు స్పష్టంగా వ్యక్తపరచగలుగుతారు.

NEP-2020 ప్రకారం భాషాభ్యసనం పిల్లల్లో సమర్థవంతమైన సంభాషణ సామర్థ్యాన్ని, సృజనాత్మక ఆలోచనను, పఠన-లేఖన నైపుణ్యాలను పెంపొందిస్తుంది. బహుభాషా విద్య పిల్లల ఆలోచనా శక్తిని విస్తరించి, భిన్న సంస్కృతులను గౌరవించే దృక్పథాన్ని పెంచుతుంది. దీనివల్ల పిల్లలకు తమ స్వీయ గుర్తింపు, సమాజంతో అనుబంధ భావన, సాంస్కృతిక విలువల పట్ల ఆదరణ ఏర్పడుతుంది. భాషా విద్య పిల్లల్లో విమర్శనాత్మక ఆలోచనా శక్తిని, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని, స్వయంగా నేర్చుకునే నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తుంది. భాష ద్వారా కథలు, కవితలు, సంభాషణలు నేర్చుకోవడం పిల్లలలో సృజనాత్మకతను ప్రోత్సహిస్తుంది.

AP SCERT

### గాంధీజీ తలిస్మాన్ (ఆత్మపరిశీలన సూత్రం)



నేను మీకు ఒక తలిస్మాన్ ఇస్తాను. మీరు ఎప్పుడైనా సందిగ్ధంలో ఉన్నప్పుడు లేదా మీ స్వార్థం అధికమైనపుడు ఈ పరీక్షను అమలు చేయండి:
మీరు చూసిన అత్యంత పేదవాడు, అత్యంత బలహీనుడైన వ్యక్తి ముఖాన్ని గుర్తు చేసుకొని, మీరు తీసుకొనే నిర్ణయం ఆ వ్యక్తికి ఏమైనా ఉపయోగపడుతుందా? అని మీకు మీరే ప్రశ్నించుకోండి. దీని ద్వారా అతనికి ఏదైనా లాభం కలుగుతుందా? తన జీవితం, తన విధిపై అతనికి మళ్లీ నియంత్రణ పొందే అవకాశం కలుగుతుందా? మరో మాటలో చెప్పాలంటే, ఆ నిర్ణయం ఆకలితో, పేదరికంలో ఉన్న కోట్లాది ప్రజలకు స్వరాజ్యం వైపు దారి చూపుతుందా?
ఈ ప్రశ్నలకు సమాధానం ఇచ్చినప్పుడు, మీ సందేహాలు తీరిపోతాయి మరియు మీ స్వార్థం కరిగిపోతుంది.

MKGandhi



https://amaravathiteacher.com

# పాఠ్య ప్రణాళిక లక్ష్యాలు

భాష అనేది కేవలం పదాలు లేదా వ్యాకరణ నియమాల సమాహారం మాత్రమే కాదు. అది భావ వ్యక్తీకరణకు, ఆలోచనల వికాసానికి కీలకమైన సాధనం. విద్యార్థులు భాషను స్పష్టంగా, సహజంగా ఉపయోగించగలిగినప్పుడే నిజమైన భాషా నైపుణ్యం అభివృద్ధి చెందుతుంది. అందుకే భాషా బోధనలో విద్యాలక్ష్యాలు, సామర్థ్యాలు పరస్పర సంబంధంతో, అనుసంధానంగా ఉండాలి. భాష అభ్యసనానికి సమగ్ర విధానం అవసరమవుతుంది. విద్యలో సన్నాహక దశ కీలకమైనది. ఈ దశకు అవసరమైన విద్యా ప్రణాళిక లక్ష్యాలను జాతీయ విద్యా ప్రణాళిక చట్రాలు నిర్దేశించాయి.

**CG-1 :** మౌఖిక భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడం. విషయాన్ని స్పష్టంగా అర్థంచేసుకుని, అర్థవంతమైన వాక్యాలతో ఆలోచనాత్మకంగా, సమగ్రంగా వ్యక్తీకరించడం.

1.1 : వివిధ సందర్భాల్లో సులభంగా, అర్థవంతంగా సంభాషించగలగడం.

1.2 : తరగతిలో చదివిన పాఠ్యాంశాల నుంచి కీలక అంశాలను సంక్షిప్తంగా వ్యక్తీకరించడం.

1.3 : మౌఖిక ప్రదర్శనలు (చూడండి – చెప్పండి, కార్యక్రమాలలో అతిథులను ఆహ్వానించడం, సంక్షిప్త ప్రసంగాలు మరియు తరగతి చర్చలు) చేయగలగడం.

**CG-2 :** పరిచిత, అపరిచిత రచనలను (వచనం, గేయం, కవిత) చదివి అర్థం చేసుకోవడం, వ్యక్తపరచడం.

2.1 : వివిధ రచనలను అర్థం చేసుకోవడానికి, ఊహించడం, అంచనా వేయడం, దృశ్యీకరణ (Visualisation) వంటి విభిన్న అవగాహనా వ్యూహాలను అమలుచేయడం.

2.2 : కీలక అంశాలను అర్థం చేసుకోవడం మరియు సారాంశాన్ని గ్రహించడం.

**CG-3 :** అర్థం చేసుకున్న విషయాలను మరియు అనుభవాలను వ్యక్తపరచడానికి సరళమైన, అర్థవంతమైన వాక్యాలను రాయగల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం.

3.1 : వాక్యాలను క్రమంలో రాయడం, శీర్షికలు/ఉపశీర్షికలను గుర్తించడం, ప్రారంభం మరియు ముగింపును తెలుసుకోవడం, పేరాలను రూపొందించడం వంటి రచనా వ్యూహాలను ఉపయోగించడం.

3.2 : ఇచ్చిన అంశం లేదా పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత తమ అవగాహనను, ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచే పేరాలను రాయడం.

3.3 : ఇచ్చిన సమాచారంతో పోస్టర్లు, ఆహ్వాన పత్రాలు, సరళమైన కవితలు, కథలు మరియు సంభాషణలను రూపొందించడం.

3.4 : రచనలో తగిన వ్యాకరణం, సరైన వాక్య నిర్మాణాన్ని ఉపయోగించడం.

**CG-4 :** వివిధ వనరుల ద్వారా ఇంటి మరియు పాఠశాల అనుభవాలకు సంబంధించిన అంశాలలో మరింత విస్తృతమైన పదసంపదను సంపాదించడం.

4.1 : పదాల అర్థాలను చర్చిస్తూ, వివిధ రకాల రచనలను చదవడం ద్వారా పదసంపదను అభివృద్ధి చేయడం.

4.2 : వివిధ రకాల పాఠ్యాంశాలు లేదా ఇతర విషయాలను వినడం మరియు చదవడం ద్వారా పదాల అర్థాలను చర్చించి, పదసంపదను అభివృద్ధి చేయడం.

**CG-5 :** చదవడంలో ఆసక్తి మరియు అభిరుచులను అభివృద్ధి చేయడం.

5.1 : ఇంట్లో చదవడానికి గ్రంథాలయం నుండి క్రమం తప్పకుండా పుస్తకాలను తీసుకోవడం.

5.2 : గ్రంథాలయంలోని పుస్తకాలను చదవడంలో ఆసక్తిని ప్రదర్శించడం.



AP SCERT
https://amaravathiteacher.com

# ఆశించిన అభ్యసన ఫలితాలు

1. విన‌డం, ఆలోచించి మాట్లాడడం

- విన్న, చూసిన, చదివిన అంశాలను క్రమపద్ధతిలో సొంతమాటల్లో చెప్పాలి.
- చర్చల్లో స్వేచ్ఛగా పాల్గొని తమ అభిప్రాయాలు చెప్పాలి.
- గేయాలు, పాటలు, కథలు, సంభాషణలు, చిత్రాలు, పాత్రలు మొదలైన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడాలి, ప్రశ్నించాలి, చర్చించాలి.
- తమ పరిసరాలలో జరిగిన సంఘటనలను, సూక్ష్మంగా పరిశీలించిన అంశాలను మౌఖికంగా వ్యక్తీకరించాలి.

2. చదవడం, వ్యక్తపరచడం

- గేయం, కథ, సంభాషణ, కథనం, దరఖాస్తు, ఆత్మకథ, వ్యాసం, పద్యం వంటి ప్రక్రియా రూపాలు ధారాళంగా చదవాలి. వాటి గురించి సంభాషించాలి, రాయాలి.
- చదివిన అంశాల గురించి తమ అభిప్రాయాలను సొంత మాటల్లో రాయాలి.
- పాఠ్య పుస్తకాలతో ఇతర రచనా సామగ్రి (వార్తా పత్రికలు, సమాచార పట్టికలు, కార్యక్రమ నివేదికలు, బాలసాహిత్యం, ప్రకటనలు) వంటివి చదవాలి. వాటి గురించి మాట్లాడాలి.
- తమ పరిసరాలలో జరిగిన సంఘటనలను, సూక్ష్మ పరిశీలన చేసిన అంశాలపై ప్రతిస్పందనలను రాతపూర్వకంగా వ్యక్తీకరించాలి.

3. పదజాలం

- నూతన పదాలను సందర్భోచితంగా సొంత వాక్యాలలో ఉపయోగించాలి.
- సందర్భాన్ని బట్టి అర్థాలను, నిఘంటువు ద్వారా తెలుసుకొని అర్థవంతంగా పదాలను వాక్యాలలో ఉపయోగించాలి.
- భాషా క్రీడల ద్వారా సందర్భోచితంగా పదాలను రాయాలి.

4. స్వీయరచన

- విన్న, చదివిన, తెలిసిన అంశాల గురించి సొంతంగా రాయాలి.
- పాఠ్యాంశాల్లో పాత్రల గురించి, స్థలాల గురించి సంఘటనల గురించి సారాంశాలు మొదలైనవాటిని సొంత మాటల్లో రాయాలి.
- స్థాయికి తగ్గ విషయాలు, వృత్తులు, కథలకు సంబంధించిన పదాలను తెలుసుకొని సందర్భోచితంగా రచనల్లో ఉపయోగించాలి.
- ఊహించి రాయడం, సందర్భానికి తగినట్లుగా తమ అనుభవాలను రాయడం, చూసిన సంఘటలను, పండుగలను గురించి సొంత మాటల్లో రాయాలి.

5. సృజనాత్మకత

- గేయాలను, కథలను పొడిగించాలి. కథను ఊహించి రాయడం, లేఖ, సంభాషణ మొదలైనవాటిని రాయాలి.
- గేయాలను రాగయుక్తంగా పాడాలి. కథలోని పాత్రలను అభినయం చేయాలి.
- ఆహ్వాన పత్రాలు, ప్రకటన బోర్డులు, అభినందన పత్రాలు తయారు చేయాలి. మాస్కులు తయారు చేసుకుని కథలను చెప్పాలి.

6. ప్రశంస

- ఇతర రచనలలోని భాషను, ఇతరుల ఆలోచనలను, భావోద్వేగాలను, సంస్కృతి సంప్రదాయాలను, భాషాశైలిని గౌరవించగలగాలి. ఇతరులు చేసిన మంచి పనులను, వారి విజయాలను అభినందించాలి.

7. భాషాంశాలు

- భాషా వ్యాకరణాంశాలు (నామవాచకాలు, సర్వనామాలు, విశేషణాలు, క్రియ, కాలం, విభక్తి, అవ్యయం మొదలైనవి) గుర్తించాలి. వాక్య నిర్మాణం చేయాలి.
- తమ రచనలో విరామచిహ్నాలను ఉపయోగించి (పూర్ణ విరామం, స్వల్ప విరామం) రాయాలి.
- వ్యాకరణ సూత్రాలను కంఠస్థం చేయకుండా భాషా నియమాలను, వాక్య నిర్మాణాన్ని పరిశీలించి అవగాహన చేసుకోవాలి.
- పారిభాషిక పదాలను తెలుసుకొని ఉపయోగించాలి.

AP SCERT



https://amaravathiteacher.com

# తెలుగు వికాసం - 4వ తరగతి

## సెమిస్టర్ - 1

## విషయసూచిక


| క్ర.సం. | పాఠం | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| | సంసిద్ధత | (సంసిద్ధత పుస్తకం చూడండి) | | జూన్ | |
| 1. | గాంధీ మహాత్ముడు | మహనీయుల చరిత్ర | గేయం | జూలై | 1-11 |
| 2. | గోపాల్ తెలివి | సమయస్ఫూర్తి | కథ | జూలై | 12-22 |
| 3. | దేశమును ప్రేమించుమన్నా.. | దేశభక్తి | గేయం | ఆగష్టు | 23-33 |
| 4. | పరివర్తన | పిల్లల స్వభావం | కథ | సెప్టెంబర్ | 34-44 |
| 5. | సత్యమహిమ | నైతిక విలువలు | గేయకథ | అక్టోబర్ | 45-55 |
| 6. | మైండ్ మ్యాప్ | | | | 56 |


D2R6K8

Teacher Corner

G2P1W5

Student Corner

AP SCERT



https://amaravathiteacher.com

# 1 గాంధీ మహాత్ముడు

**అభ్యసన ఫలితాలు :**

- గేయాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పాడగలరు. (CG1)
- పాఠ్యాంశాన్ని, సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి చదవగలరు. ప్రశ్నలకు జవాబులు రాయగలరు. (CG2)
- నూతన పదాలను సందర్భోచితంగా సొంత వాక్యాలలో ఉపయోగించగలరు. (CG4)
- ఇచ్చిన గేయాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు గుర్తించగలరు. గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలరు. (CG3)
- విరామ చిహ్నాలను ( . , ) సరైన చోట గుర్తించగలరు. (CG3)
- ఉప్పు సత్యాగ్రహం గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కోసం గ్రంథాలయ పుస్తకాలను చదవగలరు. (CG5)

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి



1. చిత్రంలో ఎవరెవరున్నారు? వారేం చేస్తున్నారు?
2. చిత్రంలో సన్నివేశం ఏమై ఉంటుంది?
3. మీకు తెలిసిన స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు చెప్పండి.

## కవి పరిచయం




బసవరాజు అప్పారావు (జననం: 13. 12. 1894 - మరణం: 10. 6. 1933)

భావకవి, గీత కర్త. జాతీయోద్యమ కాలంలో ఈయన గీతాలు ప్రజలను గాఢంగా ప్రభావితం చేశాయి. 'బసవరాజు అప్పారావు గేయాలు' పేరిట ఈయన గీతాలు సంపుటంగా వెలువడ్డాయి.



https://amaravathiteacher.com

# గాంధీ మహాత్ముడు



గాంధిమహాత్ముడు బయలుదేరగా
కలకల నవ్విందీ, జగత్తూ, కలకల నవ్విందీ

గాంధిమహాత్ముడు చకచక నడువగ
కంపించి పోయిందీ, భూదేవీ, కంపించిపోయింది
గాంధిమహాత్ముడు బయలుదేరగా
కలకల నవ్విందీ, జగత్తూ, కలకల నవ్విందీ

గాంధిమహాత్ముడు కన్ను విప్పగా
గడగడ వణకిందీ, అధర్మము, గడగడ వణకిందీ
గాంధిమహాత్ముడు బయలుదేరగా
కలకల నవ్విందీ, జగత్తూ, కలకల నవ్విందీ

గాంధిమహాత్ముడు నవ్వు నవ్వగా
కన్నుల గట్టిందీ, స్వరాజ్యం, కన్నుల గట్టిందీ
గాంధిమహాత్ముడు బయలుదేరగా
కలకల నవ్విందీ, జగత్తూ, కలకల నవ్విందీ

AP SCERT



https://amaravathiteacher.com



గాంధిమహాత్ముడు గొంతు విప్పగా,
గణగణ మ్రోగిందీ, ప్రణవము, గణగణ మ్రోగిందీ
గాంధిమహాత్ముడు బయలుదేరగా
కలకల నవ్విందీ, జగత్తూ, కలకల నవ్విందీ

గాంధిమహాత్ముడు స్వస్తి బాడగా
కరముల దొరికిందీ, మోక్షము, కరముల దొరికిందీ
గాంధిమహాత్ముడు బయలుదేరగా
కలకల నవ్విందీ, జగత్తూ, కలకల నవ్విందీ



https://amaravathiteacher.com

## పదాలు-అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| స్వరాజ్యం | = | సొంత పాలన | ప్రణవం | = | ఓంకారం |
| మోక్షం | = | విడుపు, విముక్తి | జగత్తు | = | ప్రపంచం |
| అధర్మం | = | ధర్మం కానిది | కంపించుట | = | వణుకుట |
| కన్నువిప్పగా | = | కన్ను తెరవగా | కరములు | = | చేతులు |
| కన్నుల కట్టింది | = | కళ్ళెదుట కనిపించింది | స్వస్తి | = | శుభం |

## భావం


గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్య సాధన కొరకు బయలుదేరగా ప్రపంచం ఆనందంతో నవ్వింది. గాంధీ స్వాతంత్ర్య సాధన కొరకు వేగంగా నడవగా భూమి కంపించి పోయింది. మహాత్ముడు కన్నెత్తి చూడగా అధర్మం గడగడ వణికిపోయింది. జాతిపిత బోసినవ్వు నవ్వగా స్వరాజ్యం కనుల ఎదుటే కనిపించింది. బాపూజీ మాట్లాడినపుడు ప్రణవనాదం గణగణ మ్రోగింది. గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్య ఉద్యమానికి స్వస్తి పాడగా స్వరాజ్యం అనెడి మోక్షము చేతికి చిక్కింది.





## వినడం - ఆలోచించి మాట్లాడటం





1. గాంధీ బయలుదేరినప్పుడు జగత్తు ఎలా నవ్వింది?
2. ప్రణవం అంటే ఏమిటి?
3. గంట గణగణ మోగుతుంది కదా! ఇలా గంటలు ఎక్కడెక్కడ మోగుతుంటాయో చెప్పండి.
4. మీకు తెలిసిన దేశనాయకుల పేర్లు చెప్పండి.


AP SCERT



https://amaravathiteacher.com

## చదవడం - వ్యక్తపరచడం

**కింది పేరాను చదవి ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**



సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వతంత్ర భారతదేశానికి ప్రథమ హోంశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో భారతదేశం 565 సంస్థానాలుగా విభజించబడి ఉంది. వీరిలో ఎక్కువమంది సంస్థానాధీశులు స్వచ్ఛందంగా భారతదేశంలో కలవడానికి అంగీకరించారు. హైదరాబాదు, జమ్మూకాశ్మీర్, జునాఘడ్ వంటి పెద్ద సంస్థానాధీశులు దేశంలో కలవడానికి అంగీకరించలేదు. పటేల్‌గారి చొరవతో జునాఘడ్ దేశంలో విలీనం అయింది. జమ్మూకాశ్మీర్‌ను స్వయం ప్రతిపత్తి గల రాష్ట్రంగా ప్రకటించారు. దేశ భద్రత దృష్ట్యా, స్థానిక ప్రజల ఉద్యమం వలన పటేల్ సాహసోపేతమైన నిర్ణయంతో, సైనిక చర్య ద్వారా హైదరాబాదు సంస్థానాన్ని 1948లో భారతదేశంలో విలీనం చేశారు. ధైర్య సాహసాలకు మారుపేరైన సర్దార్ వల్లభాయ్ పటేల్ 'ఉక్కుమనిషి' అనే బిరుదును పొందారు.

AP SCERT

1. స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి హోంశాఖ మంత్రి ఎవరు? ( )

   ఎ) గాంధీజీ బి) నెహ్రూ సి) వల్లభాయ్ పటేల్ డి) డా॥ అంబేద్కర్

2. ఏ సంస్థానాన్ని స్వయం ప్రతిపత్తి గల రాష్ట్రంగా ప్రకటించారు? ( )

   ఎ) జునాఘడ్ బి) హైదరాబాద్ సి) జమ్మూకాశ్మీర్ డి) పిఠాపురం

3. సర్దార్ పటేల్‌కు ఉన్న బిరుదును గుర్తించి '◯' చుట్టండి.

   ఆంధ్రకేసరి, జాతిపిత, చాచాజీ, ఉక్కు మనిషి

4. 'విలీనం' అనే పదానికి అర్థం ______________

5. హైదరాబాద్ సంస్థానాన్ని పటేల్ భారతదేశంలో ఎలా విలీనం చేశారు?

జ. ____________________________________________

____________________________________________



https://amaravathiteacher.com



## పదజాలం



**(అ) గేయంలో కింది పదాలు గుర్తించి '◯' చుట్టండి. సూచించిన అక్షరాలతో మొదలయ్యే పదాలను పట్టికలో మరికొన్ని రాయండి.**

1. గాంధీజీ  2. పోయింది  3. కంపించి  4. గడగడ
5. వణికింది  6. నడువగ  7. భూదేవి  8. చకచక

| | గా | పో | కం | చ |
|---|---|---|---|---|
| ఉదా॥ | గాలి | పోరు | కందిరీగ | చలిగాలి |
| | | | | |

| | వ | న | భూ | గ |
|---|---|---|---|---|
| ఉదా॥ | వల | నలక | భూదేవి | గజగజ |
| | | | | |



## స్వీయరచన



అ) స్వరాజ్యం అంటే ఏమిటి?

ఆ) గేయంలో 'కంపించి పోయింది' అని ఉంది కదా! భూమి ఎప్పుడు కంపించి పోయిందని కవి చెప్పాడు?

ఇ) గాంధీ స్వాతంత్ర్య సమర నినాదాలే మంత్రాలుగా మారుమ్రోగాయి కదా! మీకు తెలిసిన కొన్ని నినాదాలు రాయండి.

ఈ) గాంధీ మహాత్ముడు నిర్వహించిన 'ఉప్పు సత్యాగ్రహం' గురించి తెలుసుకోండి. సత్యాగ్రహం గురించి రెండు వాక్యాలు రాయండి.

ఉ) గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

ఊ) గాంధీ మహాత్ముని గురించి మీరు ఏమి తెలుసుకున్నారో క్లుప్తంగా రాయండి.

AP SCERT



https://amaravathiteacher.com



## సృజనాత్మకత



**మన జెండా చిత్రం గీసి, రంగులు వేయండి. జెండా గురించి నాలుగైదు వాక్యాలు రాయండి.**



## ప్రశంస

**గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్యంకోసం పోరాడారు కదా! స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారిని నువ్వు ఎలా అభినందిస్తావు?**

AP SCERT



## భాషాంశాలు

**కింది పేరాను చదవండి.**

రవి, మాధురి, గౌతమ్, మీరా, నాగమణి కలిసి శివాలయానికి వెళ్ళారు. దారిలో లత, శ్రీను, ప్రియ, హర్షిత కలిశారు. ఆ గుడి దగ్గర జరుగుతున్న జాతర విశేషాలను రవి, మాధురి, మీరా వీరికి వివరించారు. అందరూ కలిసి అక్కడ ఉన్న హోటల్లో అల్పాహారం తీసుకున్నారు.

పై పేరాలో వాక్యాల చివర ఉన్న విరామచిహ్నాన్ని **'పూర్ణవిరామచిహ్నం'** అంటారు. దీనిని ' **.** ' (ఫుల్‌స్టాప్)గా సూచిస్తారు. వాక్యాలను చదివేటప్పుడు మధ్యలో కొద్దిగా ఆపి చదువుతాము. వాటికి వాడే గుర్తును **'స్వల్పవిరామచిహ్నం'** అంటారు. దీనిని ' **,** ' (కామా) చే సూచిస్తాము.

**కింది వాక్యాలను చదవండి. ( . , ) విరామచిహ్నాలను ఉంచండి.**

1. గీత పాఠశాలకు వెళ్ళింది
2. అమ్మ బజారులో వంకాయలు బీరకాయలు బెండకాయలు కొనింది



https://amaravathiteacher.com

## ప్రాజెక్టు పని

మన దేశ గొప్పతనాన్ని తెలిపే ఏవైనా పాటలు / గేయాలు / కవితలు సేకరించి రాయండి. ప్రదర్శించండి.

## దీనిని కూడా తెలుసుకోండి

**దండిసత్యాగ్రహం / ఉప్పుసత్యాగ్రహం :**




భారతదేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ ఉప్పు సత్యాగ్రహాన్ని నిర్వహించారు. దీనినే 'దండిసత్యాగ్రహం' అంటారు. బ్రిటీష్ ప్రభుత్వం ఉప్పు మీద పన్నును వేసినందుకు నిరసనగా గాంధీజీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు వేలాదిమందితో కలిసి పాదయాత్ర చేశారు. గుజరాత్‌లోని 'దండి' వద్ద ఉప్పును తయారు చేసారు. అందుకే దీనికి 'దండిసత్యాగ్రహం' అని పేరు.



https://amaravathiteacher.com

పాడుదాం..

# తేనెల తేటల మాటలతో



పల్లవి :
తేనెల తేటల మాటలతో
మన దేశమాతనే కొలిచెదమా
భావం భాగ్యం కూర్చుకుని
ఇక జీవనయానం చేయుదమా
॥తేనెల॥

చ॥ 1)
సాగరమేఖల చుట్టుకొని
సురగంగ చీరగా మలచుకొని
గీతాగానం పాడుకొని
మనదేవికి యివ్వాలి హారతులు
॥తేనెల॥

చ॥ 2)
గాంగ జటాధర భావనతో
హిమశైల రూపమే నిలబడగా
గలగల పారే నదులన్నీ
ఒక బృందగానమే చేస్తుంటే
॥తేనెల॥

చ॥ 3)
ఎందరొ వీరుల త్యాగఫలం
మన నేటి స్వేచ్ఛకే మూలధనం
వారందరినీ తలచుకొని
మన మానస వీథిని నిలుపుకొని
॥తేనెల॥

## కవి పరిచయం



**ఇంద్రగంటి శ్రీకాంతశర్మ (జననం:29.05.1944 - మరణం:25.07.2019)**

కవి, కథకులు, విమర్శకులు. తెలుగులో అనుభూతి కవిత్వానికి ప్రతినిధి. 'అనుభూతి గీతాలు' ఈయన కవితా సంపుటి, లలితగీత కర్త, ఆకాశవాణిలో పని చేశారు.



https://amaravathiteacher.com

# దేశనాయకుని నిజాయితీ



లాల్ బహదూర్ శాస్త్రి స్వతంత్ర భారత దేశానికి రెండవ ప్రధానమంత్రి. మొదటగా జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే మంత్రిగా పనిచేశారు. దేశంలో అతి పెద్ద రైల్వే ప్రమాదం జరిగినప్పుడు నైతిక భాధ్యత వహిస్తూ రాజీనామా చేసిన మొదటి రైల్వే మంత్రిగా చరిత్రలో నిలిచారు.

1956 నవంబర్‌లో తమిళనాడులోని అరియలూరు సమీపంలో ఒక ఘోరమైన రైలు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి నైతిక బాధ్యత వహించి లాల్ బహదూర్ శాస్త్రిగారు రైల్వే మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ చర్యకు పార్లమెంట్ మరియు దేశం ఆయనను ఎంతో ప్రశంసించాయి.

రాజీనామా చేసిన తర్వాత ఆయన ఇంటికి వెళ్ళారు. ఇల్లంతా చీకటిగా ఉంది. ప్రభుత్వ సొమ్ము ఉపయోగించుకొని తన సొంత ఇంటికి కరెంట్ బిల్లు చెల్లించడం ఇష్టం లేక బిల్ కట్టలేదు. అందుచేత వారింటికి కరెంటు సప్లై ఆపేశారు. దానికి కారణం అడిగితే 'ఇకపై మంత్రిని కాదు కనుక అన్ని ఖర్చులు స్వయంగా చెల్లించవలసి ఉంటుందని' తెలిపారు. 'ఒక పార్లమెంటు సభ్యునిగా, మంత్రిగా నేను అవసరమైన సమయం పనిచేయాలి. నా సొంత ఇంటి కోసం, ఆదా చేయడానికి తగినంత సమయం వెచ్చించలేదు. ఎక్కువగా సంపాదించలేదు' అని తెలిపారు.

లాల్ బహదూర్ శాస్త్రిగారు ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఇండో-పాకిస్థాన్ యుద్ధం వచ్చింది. సరిహద్దులలోకి వెళ్ళి సైనికులలో ఉత్సాహం నింపి, దేశాన్ని నడిపించారు. అతని నినాదం, 'జై జవాన్ – జై కిసాన్' యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి వచ్చింది. ఈ యుద్ధం తాష్కెంట్ ఒప్పందం ద్వారా పూర్తయినది. వారు అనేక సంవత్సరాలపాటు కేబినెట్ మంత్రిగా ఉన్నప్పటికీ మరణించే నాటికి పేదరికంలో ఉన్నారు. ప్రభుత్వ ధనంతో కొత్త కారును కొనుక్కోవచ్చు కానీ ఆయన ఒక పాత కారును వాయిదాల పద్ధతితో కొనుగోలు చేసారు. దానికి వాయిదాలు చెల్లిస్తూ ఉండేవారు. అతను 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటి'లో సభ్యులు. ఆ సంస్థ సభ్యులు తమ సొంత ఆస్తులను పెంచుకోకూడదని, ప్రజా సేవకులుగా ఉండాలని కోరారు.

మూర్తీభవించిన నీతి నిజాయితీలకు లాల్ బహదూర్ శాస్త్రి గారు నిలువెత్తు ఉదాహరణగా చెప్పవచ్చు.

**– కులదీప్ నయ్యర్ గారి 'జ్ఞాపకాలు' నుంచి**

APSCERT



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1) కింద ఇచ్చిన ద్విత్వాక్షర పదాలలో తప్పుగా ఉన్న పదాన్ని గుర్తించండి. ( )

అ) వెన్నెల ఆ) పట్టీలు

ఇ) చిన్న పిల ఈ) కన్నులు

2) 'గాంధీజీ' దేనిని వదిలి పెట్టమని చెప్పాడు? జ: ______________________

3) **కింది పేరాను చదివి, ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.**

ఒక అడవిలో ఒక చీమ, ఒక మిడత ఉండేవి. చీమ ఎప్పుడూ కష్టపడి పని చేస్తూ, భవిష్యత్తు కోసం ఆహారాన్ని దాచుకునేది. కానీ మిడత మాత్రం ఎప్పుడూ పాటలు పాడుతూ, ఆడుతూ కాలం గడిపేది. వర్షాకాలం రాగానే, చీమ తన ఇంట్లో హాయిగా ఆహారం తింటూ ఉంది. మిడతకు మాత్రం తినడానికి ఏమీ దొరక్క ఆకలితో అలమటించింది. అప్పుడు మిడతకు చీమ కష్టం విలువ తెలిసింది.

i) పై పేరాలో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకున్న జీవి ఏది? ( )

అ) మిడత ఆ) చీమ ఇ) చేప ఈ) కుందేలు

ii) మిడత ఎందుకు ఆకలితో అలమటించింది? ఈ కథ ద్వారా మీరు ఏం నేర్చుకున్నారు?

4) 'వెలవెల' ఇటువంటి ధ్వన్యనుకరణ పదాలు పాఠంలో నుండి రెండు పదాలు రాయండి.

1. ______________________ 2. ______________________

5) 'గాంధీజీ' గురించి మీకు తెలిసిన ఐదు వాక్యాలు రాయండి. అందులో 'అహింస, సత్యం' అనే పదాలు ఉపయోగించాలి.

6) స్వాతంత్ర్య సమరయోధులలో నీకిష్టమైన వారిని గురించి ప్రశంసిస్తూ నాలుగు వాక్యాలు రాయండి.

7) పాఠంలో మహాత్ముడు సత్యం, అహింస ద్వారా సాధించిన విషయాలు తెలుసుకున్నారు కదా! మీకు నచ్చిన దేశ నాయకుని గురించి రెండు వాక్యాలు రాయండి.

______________________________________________

______________________________________________

8) మీ ప్రాంతంలో స్వాతంత్రం కోసం పోరాడిన /పాల్గొన్న వ్యక్తులు ఎవరున్నారో తెలుసుకొని వారి గురించి రాయండి.

______________________________________________

______________________________________________

AP SCERT




https://amaravathiteacher.com

# 2 గోపాల్ తెలివి

**అభ్యసన ఫలితాలు :**

- గోపాల్ తెలివి కథను సొంత మాటల్లో చెప్పగలరు. పాఠాన్ని ధారాళంగా చదవగలరు. (CG2)
- పదాలకు అర్థాలు తెలుసుకొని వాక్య ప్రయోగం చేయగలరు. (CG4)
- ప్రశ్నలకు జవాబులు సొంత మాటల్లో రాయగలరు. విరామ చిహ్నాలను పాటించగలరు. (CG3)
- పొడవును అంచనా వేయడానికి పూర్వకాలపు కొలతలను గుర్తించి పెద్దల ద్వారా తెలుసుకుంటారు. గ్రంథాలయ పుస్తకాలు చదవగలరు. (CG5)
- పాఠంలోని సంఘటనలను సొంత మాటల్లో చెప్పగలరు. (CG1)
- పాఠ్యాంశాలను, కథను చదవగలరు. ప్రశ్నలకు జవాబులు రాయగలరు. (CG2)

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి




APSCERT

1. చిత్రంలో ఏమేమి కనిపిస్తున్నాయి?
2. పై చిత్రాల ఆధారంగా కథను చెప్పండి.



https://amaravathiteacher.com

# గోపాల్ తెలివి



ఒకసారి ఢిల్లీ సుల్తానుకు ఒక ఆలోచన వచ్చింది. తన సామంత రాజులందరినీ పిలిపించాడు. సుల్తాను "తమను ఎందుకు పిలిపించాడా?" అని వాళ్లంతా మథనపడుతున్నారు. దర్బారు ప్రారంభమయింది. సుల్తాను అందరినీ కలయజూశాడు. "నేను రెండు ప్రశ్నలు వేస్తాను. సమాధానాలు చెప్పగలరా?" అని అడిగాడు సుల్తాను. సామంతులంతా నిశ్శబ్దంగా కూర్చున్నారు. సుల్తాను అడిగాడు "ఈ భూమి పొడవు ఎంత? వెడల్పు ఎంత?" అందరూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

సుల్తాను తన రెండో ప్రశ్న అడిగాడు "ఆకాశంలో ఎన్ని నక్షత్రాలున్నాయి?" ఈసారి సామంతుల ముఖాలు పాలిపోయాయి. "ఏమిటీ ప్రశ్నలు? వీటికి ఎవరు జవాబులు చెప్తారు?" తమ తమ పట్టణాలకు వెళ్లి, పండితులతో చర్చించి చెప్తామన్నారు. సుల్తాను త్వరగా సమాధానం చెప్పమన్నాడు. సామంతులంతా తమ పట్టణాలకు వెళ్లిపోయారు. సుల్తాను సామంతుల్లో మాల్వారాజు జయచంద్రుడొకడు.


జయచంద్రుడు సభచేశాడు. దర్బారులో ఉన్న పండితులందరికీ సుల్తాను వేసిన ప్రశ్నలు వినిపించాడు. ఆస్థానపండితులు కూడా ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ఈ ప్రశ్నలకు సమాధానం ఎలా చెప్పగలరు?



https://amaravathiteacher.com

సుల్తాను కావాలనే ఇటువంటి చిక్కుసమస్య ఇచ్చాడన్నారు. ఇంతలో ఆస్థాన విదూషకుడు గోపాల్ వచ్చాడు. ప్రశ్నలు విన్నాడు. ఒక్క క్షణం ఆలోచించాడు. అతని ముఖంలో చిరునవ్వు వెలిసింది. "ఇంతేనా! దీనికి దిగులుపడతారెందుకు? నన్ను సుల్తాను దగ్గరికి పంపండి. నేను చూసుకుంటాను" అన్నాడు. గోపాల్ విషయాన్ని ఇంత తేలిగ్గా తీసుకోవడం జయచంద్రుడికి కోపం తెప్పించింది. "తమాషా కాదు, తలలు పోతాయ్" అన్నాడు. గోపాల్ కూడా గంభీరంగా అన్నాడు "రాజా! ఎటువంటి చిక్కు ప్రశ్నకైనా సమాధానం ఉండకపోదు. అపాయాన్ని ఉపాయంతో తప్పించుకోవాలి. ఈ విషయం నాకు వదిలేయండి. మీరు నిశ్చింతగా ఉండండి." రాజు గోపాల్‌ని సుల్తాను దగ్గరికి పంపాడు.

గోపాల్ సుల్తాను దర్బారుకు వెళ్లి సుల్తానుకు వందనం చేశాడు. తానెవరో ఎందుకు వచ్చాడో చెప్పుకున్నాడు. "అయితే సమాధానాలు చెప్పు" అన్నాడు సుల్తాను. "మహా ప్రభూ! ఇవి ఎటువంటి చిక్కుప్రశ్నలో మీకు తెలుసు. ఈ భూమినంతా కొలవాలి, ఆకాశంలో ఉన్న నక్షత్రాలన్నీ లెక్కపెట్టాలి. చాలా డబ్బు ఖర్చవుతుంది. సమయం పడుతుంది" అని చెప్పాడు గోపాల్. సుల్తాను తల ఊపాడు. చాలా డబ్బు ఇచ్చాడు. "నీకు సంవత్సరం గడువు ఇస్తున్నాను. మళ్లీ ఈనాటికి నీవు జవాబులతో రావాలి. లేకపోతే నీకు కఠినమైన శిక్ష విధిస్తాను" హెచ్చరించాడు సుల్తాను. "అలాగే ప్రభూ!" అంటూ సెలవు తీసుకున్నాడు గోపాల్. గోపాల్ తన పట్టణానికి వెళ్లిపోయాడు.



రాట్నాల వాళ్లని చేతనైనంత దారం వడకమని డబ్బిచ్చాడు. సంవత్సరం పూర్తికావచ్చింది. వడికిన దారం పదహారు బండ్లకు సరిపోయింది. గోపాల్ పాతిక గొర్రెలు కొన్నాడు. సరిగ్గా గడువు రోజున సుల్తాను దర్బారులో ప్రత్యక్షమయ్యాడు. సుల్తాను అడిగాడు "గోపాల్ జవాబులు తెలుసుకున్నావా?"

గోపాల్ "తెలుసుకున్నాను మహాప్రభూ!" "అయితే చెప్పు. ఆలస్యమెందుకు?" అన్నాడు సుల్తాను. "మహాప్రభూ! సభా భవనం వెలుపల ఉంచాను జవాబులు. మీరు వచ్చి చూడండి. ఇక్కడికి తీసుకొనిరాలేను" అని చెప్పాడు గోపాల్. సుల్తానుకు ఆశ్చర్యం కలిగింది. సమాధానాలు వెలుపల ఉన్నాయా? సరే చూద్దాం అనుకున్నాడు. దర్బారీలందరితో సుల్తాను సభాభవనం ఆవరణలోకి వచ్చాడు. అక్కడ పదహారు బండ్లున్నాయి. వాటిలో పెద్ద




https://amaravathiteacher.com

పెద్ద దారపు ఉండలున్నాయి. సుల్తాను గోపాల్ వైపు చూశాడు.

"మహాప్రభూ! ఈ ఎనిమిది బండ్లలోని దారంతో భూమి నిలువును కొలిచాను. తక్కిన ఎనిమిది బండ్ల దారం భూమి అడ్డం కొలత. ఈ దారం కొలుచుకుంటే మీకు భూమి పొడవు, వెడల్పు తెలిసిపోతుంది." సుల్తానుకేదో అర్థమైంది. "సరేలే, మరి నక్షత్రాలో" అన్నాడు. "ఆ లెక్క కూడా తెచ్చాను. ఇవిగో ఈ పాతిక గొర్రెలు. ఆకాశంలో ఒక్కో నక్షత్రానికి ఒక్కో గొర్రె వెంట్రుక. ఈ గొర్రెల వెంట్రుకలన్నీ లెక్కించుకుంటే మీకు నక్షత్రాల సంఖ్య ఇట్టే తెలిసిపోతుంది మహాప్రభూ" అన్నాడు గోపాల్ ఎంతో వినయంగా. సుల్తానుకు గోపాల్ తెలివి పూర్తిగా అర్థమైపోయింది. ఏమనగలడు? కాదనలేడు, ఔననలేడు. అలా ఆలోచిస్తూ ఆలోచిస్తూ సుల్తాను పకపకా నవ్వాడు.

"చాలా చక్కగా ఉన్నాయి నీ సమాధానాలు గోపాల్" అని ప్రశంసించాడు. గోపాల్‌ని సన్మానించి పంపాడు. బహుమతులతో తిరిగి వచ్చిన గోపాల్‌ని చూసి జయచంద్రుడెంతో సంతోషించాడు. జరిగిన కథంతా విని పగలబడి నవ్వడం ఇప్పుడతని వంతయింది.





https://amaravathiteacher.com

## పదాలు-అర్థాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | దర్బారు | = | రాజసభ | 8. | సుల్తాన్ | = | రాజు, చక్రవర్తి |
| 2. | విదూషకుడు | = | హాస్యగాడు | 9. | ప్రశంసించు | = | పొగడు |
| 3. | సామంతులు | = | రాజు కింద ఉండే చిన్న రాజులు | 10. | దిగులు | = | విచారం, బాధ |
| 4. | కఠినమైన | = | కష్టమైన | 11. | సమాధానం | = | జవాబు |
| 5. | ప్రత్యక్షం | = | కళ్ళముందు కనిపించడం | 12. | ఆస్థానం | = | రాజసభ |
| 6. | గంభీరంగా | = | హుందాగా | 13. | నిశ్చింత | = | ఆందోళన లేకపోవడం |
| 7. | మథనపడు | = | లోలోపల బాధపడు | 14. | తమాషా | = | వినోదం, హాస్యం |


## వినడం - ఆలోచించి మాట్లాడటం

1. ఢిల్లీ సుల్తానుకు వచ్చిన ఆలోచన ఏమిటి?
2. సుల్తాను అడిగినది చిక్కు సమస్య. చిక్కుసమస్య అంటే ఏమిటి? ఇలాంటివి మీరు విన్నవి చెప్పండి.
3. 'గోపాల్ తెలివి' కథను మీ సొంత మాటల్లో చెప్పండి.

## చదవడం - వ్యక్తపరచడం

**కింది పేరాను చదవండి. ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.**

ఒక మడుగులో దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుడు, దీర్ఘసూత్రుడు అనే మూడు చేపలు ఉన్నాయి. అవి హాయిగా మడుగులో వర్షాకాలం అంతా ఉంటాయి. ఇప్పుడు శీతాకాలం చివరకు వచ్చేసింది. రానున్నది వేసవికాలం కనుక దీర్ఘదర్శి "ఈ మడుగు ఎండిపోతుంది" అని ముందుగానే ఊహించింది. వెంటనే తన మిత్రులకు రాబోయే ఆపదను గురించి చెప్పింది. "వచ్చేది వేసవికాలం. ఈ మడుగు చిన్నది. ఎండాకాలం వస్తే ఎండిపోతుంది. మనము ఇప్పుడే వేరే పెద్దమడుగులోకి వెళ్ళి పోదాము" అని అంది.



AP SCERT



https://amaravathiteacher.com

1. మడుగులో ఉన్న చేపల పేర్లలో లేని పేరు? ( )

అ) దీర్ఘదర్శి ఆ) దీర్ఘకాలుడు ఇ) దీర్ఘ సూత్రుడు ఈ) ప్రాప్త కాలజ్ఞుడు

2. రాబోయే ఆపదను ముందుగానే ఊహించినవారు ____________

3. ఏ కాలం గురించి ఆలోచించి ఆపద వస్తుందని చేపలు బాధపడ్డాయి?

జ. ________________________________

4. దీర్ఘదర్శి ఏమి ఊహించింది?

జ. ________________________________



## పదజాలం



అ) పాఠం చదవండి. పాఠంలోని గుణింతాక్షర, ద్విత్వాక్షర, సంయుక్తాక్షర పదాలను గుర్తించి రాయండి.

| గుణింతాక్షర | ద్విత్వాక్షర | సంయుక్తాక్షర |
|---|---|---|
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |

ఆ) కింది గడులలోని అక్షరాలను ఉపయోగించి సంయుక్తాక్షర పదాలను తయారుచేయండి.

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ఉదా : నక్షత్రాలు

________ ________

________ ________

________ ________

________ ________

ఇ) కింది పదాలను తగిన క్రియా పదాలతో జతపరచండి. ఆ పదాలతో వాక్యాలను రాయండి.

| | | |
|---|---|---|
| రంగురంగుల బొమ్మలు | చెప్పేస్తాం | ________ |
| మైదానంలో ఆటలు | వదిలేస్తాం | ________ |
| చిట్టిచిట్టి కథలు | చేసేస్తాం | ________ |
| కాగితం పడవలు | ఊగేస్తాం | ________ |
| ఊహల ఊయలు | ఆడేస్తాం | ________ |

AP SCERT



https://amaravathiteacher.com

## స్వీయరచన

1. సుల్తాన్ అడిగిన ప్రశ్నలేమిటి?
2. గోపాల్ ఎవరు? ఎక్కడుంటాడు?
3. గోపాల్ భూమి పొడవు, వెడల్పులు ఎలా కొలిచానని చెప్పాడు?
4. గోపాల్ నక్షత్రాలను ఎలా లెక్కించానని చెప్పాడు?
5. గోపాల్ చిక్కు ప్రశ్నలకు సమాధానం చెప్పాడు కదా! మీకు తెలిసిన ఒక చిక్కు ప్రశ్న రాసి దానికి సమాధానం రాయండి.
6. గోపాల్ తెలివి కథను మీ సొంతమాటల్లో చెప్పండి. రాయండి.

## సృజనాత్మకత

**కింది పొడుపు కథ చదవండి. ఇటువంటివి రెండు పొడుపు కథలు రాయండి.**

ఉదాహరణ : నాకు నాలుగు కాళ్లు ఉంటాయి కానీ నడవలేను.
నాకు రెండు చేతులు ఉంటాయి కానీ పనులు చేయలేను.
వచ్చిన వారికి మర్యాద చేస్తాను.
ఎవరిని? నేనెవరిని? సమాధానం – కుర్చీ



______________________ ______________________
______________________ ______________________
______________________ ______________________
______________________ ______________________

AP SCERT

## ప్రశంస

**సుల్తాన్ ప్రశ్నలకు గోపాల్ సమాధానాలు చెప్పినందుకు, సుల్తాన్ సన్మానించాడు కదా! మీ ఉపాధ్యాయులు మిమ్మల్ని అభినందించిన ఒక సందర్భాన్ని వివరించండి.**

## భాషాంశాలు

**కింది పేరా చదవండి. ' ! ' ముందున్న పదాలకు 'O' చుట్టండి.**

వెంకట్, నాగేశ్వర్, సత్యవేణి, చంద్రలేఖ వారి తాతయ్యతో కలిసి జంతు ప్రదర్శనశాలకు వెళ్ళారు. "అబ్బో! ఈ జంతు ప్రదర్శనశాల ఎంత పెద్దది ఉందో!" అన్నది సత్యవేణి. "అవును! ఈ ప్రాంతంలో ఇదే పెద్దది అన్నాడు వెంకట్. "బాబోయ్! సింహం ఎలా చూస్తున్నదో!" అంది భయపడుతూ చంద్రలేఖ. "అందరూ ఇలా



https://amaravathiteacher.com

చూడండి! ఈ పక్షి ఎంత పెద్దదిగా ఉందో! దీని పేరేమిటో?" అన్నాడు నాగేశ్వర్, "దీని పేరు 'ఈము'. దీన్ని మనం కూడా పెంచుకోవచ్చు." అన్నాడు తాతయ్య.

పై వాక్యాలలో **(!)** చిహ్నాన్ని **'ఆశ్చర్యార్థక చిహ్నం'** అంటారు. ' ! ' గుర్తును 'ఆశ్చర్యం, ఆనందం, కోపం, బాధ, ఉత్సాహం...' మొ॥ వాటికి ఉపయోగిస్తారు.

**కింది వాక్యాలలో (!) ఆశ్చర్యార్థక చిహ్నాన్ని ఉంచండి.**

1. ఆహా ఎంత చల్లని గాలి.
2. శభాష్ నువ్వు బాగా చదువుతున్నావు.




## ప్రాజెక్టు పని

**మీ పాఠశాల గ్రంథాలయంలో కథలను చదవండి. కథలో మీకు నచ్చిన అంశాలను రాయండి. ప్రదర్శించండి.**



## దీనిని కూడా తెలుసుకోండి

పూర్వకాలంలో పొడవును అంగుళాలు, అడుగులు, గజాలు, మైళ్ళు, క్రోసులు, ఆమడలుగా కొలిచేవారు. బెత్తెడు అంటే నాలుగువేళ్ళ వెడల్పు కొలత. జాన అంటే బొటనవేలు, చిటికెన వేలు ఉపయోగించి కొలిచే కొలత చిటికెడు. మూర అంటే మధ్య వేలి చివర నుంచి మోచేతి చివరి వరకు కొలిచే కొలత. బార అంటే రెండు చేతులు చాచితే కనిపించే కొలత. వీటిని గురించి మరింత సమాచారం మీ ఉపాధ్యాయులద్వారా, పెద్దలద్వారా తెలుసుకోండి.





AP SCERT



https://amaravathiteacher.com

## పాడుదాం..

# బ్రహ్మమొక్కటే



పల్లవి : తందనాన అహి తందనాన పురె
తందనాన భళా తందనాన
బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే
పరబ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే

చ॥ కందువగు హీనాధికములిందు లేవు
అందరికి శ్రీహరే అంతరాత్మ
ఇందులో జంతుకులమంతానొక్కటే
అందరికి శ్రీహరే అంతరాత్మ ॥

చ॥ నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటునిద్ర అదియు నొకటే
మెండైన బ్రాహ్మణుడు మెట్టుభూమి యొకటే
చండాలుడుండేటి సరిభూమి యొకటే ॥

చ॥ కడగి యేనుగు మీద కాయు యెండొకటే
పుడమి శునకము మీద బొలయు యెండొకటే
కడుపుణ్యులను పాపకర్ములను సరిగావ
జడియు శ్రీ వేంకటేశ్వరుని నామమొకటే ॥

AP SCERT

### కవి పరిచయం



**తాళ్ళపాక అన్నమయ్య (1408-1503)**


అన్నమయ్య పద కవితా పితామహులు. 32వేల సంకీర్తనలను రాశారని ప్రతీతి. వేంకటేశ్వరస్వామి కేంద్రంగా విశిష్ట సాహిత్యాన్ని, సంగీత సంస్కృతిని నిర్మించారు. తేట తెలుగు పలుకుబడి, దేశీ పద సంపద, వాడుక భాషలోని అపురూప మాధుర్యం అన్నమయ్య కవిత్వంలో పొంగిపొర్లుతుంటాయి.



https://amaravathiteacher.com

## చదువుదాం

## చిక్కుప్రశ్న - వివేకవంతమైన జవాబు



అనగనగా ఒక రాజు. ఆ రాజు గారు అరవై ఏళ్ళ ఉత్సవంలో ఒక ప్రకటన చేశారు. "రాబోయే పున్నమి రోజు నేనొక ప్రశ్న వేస్తాను. దానికి జవాబు చెప్పిన వారికి వెయ్యి బంగారు కాసులు ఇస్తాను". ఇదీ రాజుగారి ప్రకటన.

పున్నమి రోజు రానే వచ్చింది. జనం తండోపతండాలుగా రాజధానికి చేరుకున్నారు. అందరూ రాజుగారు అడిగే ప్రశ్నల కోసం ఎదురు చూస్తున్నారు. రాజుగారు ఇలా చెప్పారు.

"మహారాణిగారికి గుత్తివంకాయకూర తినాలనిపించింది. వెంటనే వంటవాడిని పిలిచింది. "కూరలో మసాలా బాగా వెయ్యి, గుత్తివంకాయ కూర ఘుమఘుమలాడుతూ ఉండాలి" అని చెప్పింది. వంటవాడు రంగంలోకి దిగాడు. సన్నికల్లు మీద మసాలా నూరుతున్నాడు. కూర వండక ముందే వాసన గుబాళించేస్తోంది.

వంటవాడి కూతురు ఉయ్యాలలో పడుకొని నిద్రలేచి ఏడుస్తోంది. పొయ్యి దగ్గర ఉన్న నీళ్ళ బిందె పట్టుకొని వంటవాడి కొడుకు ఆడుకొంటున్నాడు. ఆ నీళ్ళుపడి మంటలు ఆరుతున్నాయి. అది చూసిన వంటవాడికి ఎక్కడలేని కోపం వచ్చింది.

దీన్ని వంటవాడి భార్య చూసింది. "ఒరేయ్! నీకు పొయ్యిదగ్గర ఏం పనిరా? పొయ్యిలో పడ్డావంటే నీకు చావు మూడుతుంది" అని వాణ్ణి పట్టుకొని దూరంగా లాగింది. ఎలాగైతేనేం గుత్తివంకాయ కూర తయారైంది. దాన్ని తిని మహారాణి మహదానంద పడిపోయింది. సంతోషం పట్టలేక ఆమె వంటవాణ్ణి పిలిచింది. కొన్ని బంగారు కాసులు బహుమానంగా ఇచ్చింది." అని కథ చెప్పడం ముగించారు. "కథ బాగా విన్నారుగా! రాణిగారు వంటవాడికి ఎన్ని బంగారు కాసులు ఇచ్చింది? ఇదీ ప్రశ్న. సమాధానం కథలోనే ఉంది. ఎవరు జవాబు చెబుతారో చెప్పండి." అన్నాడు రాజు.

పండితులందరూ తలలు గోక్కున్నారు. జవాబును మాత్రం ఒక్కరైనా ఊహించలేకపోతున్నారు. అక్కడే ఉన్న ఎనిమిదేళ్ళ వెన్నెల కూడా కథను బాగా విన్నది. "రాజుగారూ! నేను జవాబు చెబుతాను" అంటూ పెద్దగా అరిచి చేతులూపింది. జవాబు చెప్పమన్నాడు మహారాజు. మహారాజా! రాణిగారిచ్చిన కాసులు "వెయ్యి నూట పదహారు" అంది వెన్నెల. "శభాష్! చిన్నదానివైనా సరిగ్గా చెప్పావు." అని దగ్గరకు తీసుకున్నాడు మహారాజు. సింహాసనం మీద కూర్చోపెట్టుకున్నాడు.

"పాపా జవాబు ఎలా చెప్పగలిగావమ్మా?" అని వెన్నెలను అడిగాడు రాజుగారు "జవాబు మీ కథలోనే ఉంది మహారాజా! మసాలా వెయ్యిలో 'వెయ్యి' ఉంది. నూరుతున్నాడులో 'నూరు' ఉంది. ఏడుస్తోందిలో 'ఏడు' ఉంది. ఆరుతున్నాయిలో 'ఆరు' ఉంది. మూడుతుందిలో 'మూడు' ఉంది. మొత్తం కలిపితే 'వెయ్యి నూటపదహారు' అని జవాబు చెప్పింది వెన్నెల. జనం చప్పట్లతో వెన్నెలను అభినందించారు. రాజుగారు ప్రకటించిన బహుమతి వెన్నెలకే దక్కింది.

**- జానపద కథ**

AP SCERT



https://amaravathiteacher.com

## నేనేమి నేర్చుకున్నాను?

1) పాఠం ఆధారంగా 'ఢిల్లీ సుల్తాన్' ఆస్థానానికి ఎవరు వచ్చారు? ( )

అ) కవి ఆ) వర్తకుడు ఇ) సైనికుడు ఈ) రాజు

2) 'విషమించు' అంటే అర్థం రాయండి. ______________

3) 'గోపాల్ తెలివైనవాడు' – గీత గీసిన పదం యొక్క భాషాభాగం ______________

4) కింది పేరాను చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

రాము చాలా నిజాయితీ గల బాలుడు. ఒకరోజు అతను బడికి వెళ్తుండగా దారిలో ఒక పర్సు దొరికింది. అందులో చాలా డబ్బులు ఉన్నాయి. రాము ఆ పర్సును తీసుకుని నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి అప్పగించాడు. పోలీసులు రాము నిజాయితీని మెచ్చుకుని అతనికి బహుమతిని ఇచ్చారు.

i) పై పేరా ద్వారా అందరూ మెచ్చుకోవాలంటే ఎలా ఉండాలి? ( )

అ) ఓర్పుగా ఆ) నేర్పుగా ఇ) నిజాయితీగా ఈ) దురుసుగా

ii) పోలీసులు రామును ఎందుకు మెచ్చుకున్నారు? రాము స్థానంలో మీరు ఉంటే ఏం చేసేవారు?

______________

______________

5) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

అ) సన్మానం ______________

ఆ) బహుమతి ______________

6) సమస్య వచ్చినప్పుడు భయపడకుండా తెలివిగా ఆలోచించాలి. ఈ విషయాన్ని గోపాల్ పాత్ర ద్వారా ఎలా తెలుసుకున్నావు? వివరించండి.

______________

______________

7) సుల్తాను ఒక కొండను చూపించి దీని బరువు ఎంతో నాకు తెలియాలి అని అడిగినప్పుడు నీవైతే ఏమని సమాధానం చెప్తావు?

______________

______________

8) నీ స్నేహితుడు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని కలెక్టర్ నుండి బహుమతి పొందినప్పుడు వానిని ప్రశంసిస్తూ రాయండి.

______________

AP SCERT



https://amaravathiteacher.com

# 3 దేశమును ప్రేమించుమన్నా...

**అభ్యసన ఫలితాలు :**

- గేయం పాఠ్యాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలరు. (CG1)
- గేయాన్ని పొడిగించి రాయగలరు. విరామ చిహ్నాలు పాటించగలరు. (CG3)
- సందర్భాన్ని బట్టి అర్థాలను, నిఘంటువు ద్వారా తెలుసుకొని అర్థవంతంగా పదాలను వాక్యాలలో ఉపయోగించగలరు. (CG4)
- వాక్య చిహ్నాలు ( . , ! ) ఉపయోగించడం తెలుసుకుంటారు. (CG3)
- జాతీయజెండా రంగులు, వాటి ప్రాముఖ్యత గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం గ్రంథాలయం నుంచి సేకరిస్తారు. (CG5)
- 'తెలుగు తల్లి' పాటను పాడగలరు, అభినయం చేయగలరు. (CG1)
- పాఠం చదవగలరు. ప్రశ్నలకు జవాబులు రాయగలరు. (CG2)

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి




1. చిత్రంలో ఏమేమి వస్తువులు ఉన్నాయి? ఎవరెవరు ఉన్నారు?
2. జెండా ఎప్పుడెప్పుడు ఎగరవేస్తారు?
3. మన జాతీయ జెండాలో ఏయే రంగులు ఉంటాయి?

## కవి పరిచయం

**గురజాడ వేంకట అప్పారావు** (జననం : 21.9.1862 - మరణం : 30.11.1915)



ఆధునిక తెలుగు కవిత్వానికి, సాహిత్యానికి మార్గదర్శకులు. యుగకర్త, కవి, కథకులు, నాటక కర్త, చరిత్రకారులు, శాసన పరిశోధకులు. అన్నిటికన్నా ముఖ్యంగా భాషావేత్త. తెలుగు సాహిత్యంలో వాడుకభాషను ప్రవేశపెట్టి చిరస్మరణీయమైన రచనలు చేశారు. 'కన్యాశుల్కం' నాటకం ఆధునిక తెలుగు సాహిత్యంలో అత్యంత విశిష్ట రచన.



https://amaravathiteacher.com

# దేశమును ప్రేమించుమన్నా...




దేశమును ప్రేమించుమన్న
మంచి అన్నది పెంచుమన్నా
ఒట్టి మాటలు కట్టిపెట్టోయి
గట్టి మేల్ తలపెట్ట వోయి.

పాడిపంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటుపడవోయి
తిండి కలిగితె కండ కలదోయి
కండకల వాడేను మనిషోయి.




https://amaravathiteacher.com



దేశాభిమానం నాకు కద్దని
ఒట్టి గొప్పలు చెప్పుకోకోయి
పూని యేదైనాను వొకమేల్
కూర్చి జనులకు చూపవోయి.

స్వంత లాభం కొంత మానుకు
పొరుగు వాడికి తోడుపడవోయి
దేశమంటే మట్టి కాదోయి
దేశమంటే మనుషులోయి.

చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడవవలెనోయి
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయి.

AP SCERT



https://amaravathiteacher.com

## పదాలు-అర్థాలు

| | |
|---|---|
| ఒట్టి = ఏమీ లేని | కట్టిపెట్టు = ఆపివేయి |
| కద్దు = కలదు, ఉన్నది | తలపెట్టు = మొదలుపెట్టు |
| దేశాభిమానం = దేశం మీద ప్రేమ | పాటుపడు = కష్టపడు |
| చెట్టపట్టాలు = ఒకరి చేతిని మరొకరు పట్టుకోవడం | మేలు = ఉపకారం, మంచి |
| తోడుపడు = సహాయపడు | దేశస్థులు = దేశంలోని ప్రజలు |

## భావం

1. దేశము నాదని ప్రేమించు. మంచిని ప్రోత్సహించు. మాటలతో కాలం వృథా చేయకుండా ఉపయోగపడే పనులు చెయ్యి.
2. మనదేశం పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండేలా కృషి చేయాలి. అప్పుడు దేశంలో ఉన్నవారందరికీ ఆహారం లభిస్తుంది. పౌష్టిక ఆహారం తిన్న మనిషి ఆరోగ్యంగా ఉంటాడు.



3. నాకు దేశం మీద గౌరవం అని ఎక్కువ గొప్పలు చెప్పవద్దు. జనులకు ఏదైనా ఒక మేలు చేసి చూపించు.
4. సొంత పనులు కొన్ని మానుకొనైనా సరే ఇతరులకు సహాయపడాలి. దేశం అంటే కేవలం రాళ్ళు రప్పలే కాదు, దేశం అంటే జన సమూహం అని తెలుసుకో.
5. సుఖదుఃఖాలలో అందరూ కలసికట్టుగా నడవాలి. దేశ ప్రజలందరూ మతాలు, జాతులూ వేరైనా అన్నదమ్ములలాగా కలిసి 'ఒకేమాట ఒకేబాట'గా నడవాలి.

APSCERT



https://amaravathiteacher.com

## ఇవి చేయండి



### వినడం - ఆలోచించి మాట్లాడటం



1. గేయంలో దేశాన్ని ప్రేమించాలి అన్నారు కదా! దేశాన్ని ప్రేమించాలంటే మీరేం చేస్తారు?
2. గేయ సారాంశాన్ని మీ సొంత మాటల్లో చెప్పండి.
3. ఈ గేయం ఆధారంగా దేశభక్తిని గురించి మీ భావాలు తెలపండి.
4. సొంతలాభం మానుకొని ఏం చేయాలి?
5. జాతులు, మతములు ఎలా మెలగాలి?



### చదవడం - వ్యక్తపరచడం



**అ) పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. గట్టి మేలు తలపెట్టాలంటే మనం ఏమి చేయాలి?

జ. ______________________________

2. ఐకమత్యం గురించి కవి ఏమని చెప్పారు?

జ. ______________________________

**(ఆ) కింది పేరాను చదివండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఒక వీధిలో అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉండేవారు. వారు అన్ని మతాల పండుగలను కలిసి ఆనందంగా జరుపుకుంటారు. ఒకరోజు సంతోష్, వాళ్ళ నాన్నను 'నాన్నా! మనం ఎందుకు అన్ని పండుగలు జరుపుకుంటాము'? అని అడిగాడు. అప్పుడు వాళ్ళ నాన్న నవ్వుతూ, 'బాబూ! పండుగలు ఆనందాన్ని పంచుకోవడం కోసం చేసుకుంటాము. ఆనందానికి మతం ఉండదు'. అని జవాబు ఇచ్చాడు.

1. పేరా ఆధారంగా పండుగలు ఎందుకు చేసుకుంటారు? (  )

   అ) ఆనందం కొరకు  ఆ) మాట్లాడుట కొరకు

   ఇ) దూరంగా ఉండుట కొరకు  ఈ) కొత్తబట్టలు కొరకు

2. సంతోష్‌కు వచ్చిన సందేహాన్ని వాళ్ళ నాన్న ఎలా తీర్చాడు?

జ. ______________________________

3. అన్ని మతాల పండుగలు కలిసి చేసుకోవడంపై నీ ఉద్దేశం ఏమిటి?

జ. ______________________________

4. మీ వీధిలో మీరెప్పుడైనా అలా జరుపుకున్నారా? జరుపుకుంటే ఎలా జరుపుకున్నారో రాయండి.

జ. ______________________________

AP SCERT



https://amaravathiteacher.com

## పదజాలం

**అ) కింది గళ్ళల్లో చెట్ల పేర్లు దాగి ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| రా | వి | వే | ప | మా |
| రి | అ | ని | మ్మ | మి |
| బ్బ | శో | ర్రి | మ | డి |
| కొ | క | ఉ | సి | రి |
| స | న | ప | తా | టి |

ఉదా: 1. మామిడి
2. ____________
3. ____________
4. ____________
5. ____________
6. ____________
7. ____________
8. ____________
9. ____________
10. ____________

**ఆ) పై పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

ఉదా : మామిడి ఆకులతో తోరణాలు కడతారు.

______________________________________________

______________________________________________

______________________________________________

AP SCERT

## స్వీయరచన

1. దేశాన్ని ఎలా ప్రేమించాలని కవి అన్నాడు?
2. నీవు నీ సాటివారికి ఎలా తోడ్పడుతావో సొంత మాటల్లో రాయండి.
3. అన్ని మతాల వారు ఎలా మెలగాలని కవి చెప్పాడు?
4. భారతావనిలో ప్రజలందరూ సోదర భావంతో ఉండాలనే భావాన్ని తెలుపుతూ కొన్ని వాక్యాలు రాయండి.



5. మనం దేశభక్తిని ఎలా చాటాలి?
6. "తిండి కలిగితె కండ కలదోయ్, కండ కలవాడేను మనిషోయ్" అనే గేయపాదం ద్వారా మీరేమి తెలుసుకున్నారు?



https://amaravathiteacher.com

## సృజనాత్మకత

**అ) కింది గేయాన్ని పొడిగించండి.**

వందనం వందనం
భరతమాతకు వందనం
వందనం వందనం
గాంధీ తాతకు వందనం

______________________

______________________

______________________

______________________




## ప్రశంస

**దేశభక్తి గురించి తెలుసుకున్నారు కదా! మన దేశాన్ని నిత్యం రక్షించే సైనికులు ఎవరైనా ఎదురుపడితే ఏవిధంగా ప్రశంసిస్తారు?**

## భాషాంశాలు

**అ) కింది వాక్యాలు చదవండి. ' ? ' ఈ గుర్తుకు '○' చుట్టండి.**

1. మీకు ఏయే పండ్లు ఇష్టం?
2. మీదగ్గర ఎన్ని పుస్తకాలు ఉన్నాయి?
3. ఆంధ్రప్రదేశ్‌లో మడ అడవులు ఎక్కడ ఉన్నాయి?
4. విమానాశ్రయానికి చేరుకోవాలంటే బస్సులుంటాయా?
5. విశాఖపట్నంలో ప్రముఖ పర్యాటక ప్రదేశాలు ఏవి?
6. రైల్ నిలయంలో ఏయే రకాల రిజర్వేషన్ టికెట్లు లభిస్తాయి?

AP SCERT



https://amaravathiteacher.com

పిల్లలూ! ఈ గుర్తు '?' వాక్యంలో ఎక్కడ ఉందో గుర్తించారు కదా! ఈ గుర్తును '?' 'ప్రశ్నార్థక చిహ్నం' అంటారు. అలాగే ఎప్పుడు, ఎక్కడ, ఏ, ఏది, ఎటువైపు లాంటి పదాలను కూడా ఉపయోగించాం. ఇలాంటి ప్రశ్నార్థక పదాలు, ప్రశ్నార్థక గుర్తు కలిగిన వాక్యాలను "ప్రశ్నార్థక వాక్యాలు" అంటారు.



## ప్రాజెక్టు పని

**దేశనాయకుల చిత్రాలు సేకరించండి. వారు దేశానికి చేసిన సేవలను నాలుగైదు వాక్యాలు రాయండి. వాటిని ప్రదర్శించండి.**



## దీనిని కూడా తెలుసుకోండి



జాతీయ జెండాలో మూడు రంగులు ఉంటాయి. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ. ఇవి త్యాగాన్ని, శాంతిని, పాడిపంటలనిచ్చే నేలనూ సూచిస్తాయి. జాతీయ జెండాను పింగళి వెంకయ్య గారు తయారు చేశారు. జెండా పొడవు, వెడల్పులు 3:2 నిష్పత్తిలో ఉంటాయి. జెండా మధ్యలో అశోకచక్రం ఉంటుంది. ఆ చక్రంలో 24 చువ్వలు ఉంటాయి.

భారతీయ చట్టాల ప్రకారం జెండాకు ఎల్లవేళలా గౌరవాన్ని, విధేయతను ప్రదర్శించాలి. జాతీయ పతాక నియమావళి 2002 లో జాతీయ పతాకం వాడకం మరియు జాతీయ పతాక ప్రదర్శనకు సంబంధించిన నియమాలను తెలియజేసింది. దీని ప్రకారం జాతీయ పతాకాన్ని నేలమీద పరచడం గాని, నీటిలో వేయడం గాని చేయరాదు.

జాతీయ పతాకాన్ని టేబుల్ క్లాత్‌గా గాని విగ్రహాల మీద లేదా వస్తువుల మీద కప్పడం గానీ చేయరాదు.

జెండా గౌరవాన్ని కాపాడడానికి పాటించవలసిన నియమాలు చాలా ఉన్నాయి. బహిరంగ ప్రదేశాల్లో వాతావరణ పరిస్థితులతో నిమిత్తం లేకుండా సూర్యోదయం సమయానికి ఎగురవేసి, సూర్యాస్తమయం సమయానికి దించి వేయాలి. జెండాను ఎప్పుడు తలకిందులుగా ఎగరవేయడం గానీ ముద్రించడం గాని చేయరాదు.

AP SCERT



https://amaravathiteacher.com

పాడుదాం..

# తెలుగు తల్లి

తేనె పలుకుల తెలుగు తల్లీ!
రవల వెలుగుల తెలుగు తల్లీ!
శాతవాహన శకములోపల
శాంతి పాఠము నేర్పితమ్మా! ॥ తేనె ॥

పూర్వ వేంగీ యుగములోపల
పుణ్యకవితల జెప్పితమ్మా!
కాకతీయుల కాలమందూ
ఖడ్గ పాండితి గరపితమ్మా! ॥ తేనె ॥

రెడ్డిరాయల రాజ్యమందూ
లలిత కళలను దేల్చితమ్మా!
గాంధి దేవుని యుగములోపల
సదయ హృదయుల గాంచితమ్మా ॥ తేనె ॥

సర్వమానవ సమతగూర్పగ
భారతాంబకు యశమునింపగ
కదలిరమ్మా తెలుగుతల్లీ
బ్రోవరమ్మా తెలుగుతల్లీ ॥ తేనె ॥



AP SCERT

## కవి పరిచయం

### పిల్లలమర్రి వేంకట హనుమంతరావు
**(1921 - 1989)**


పిల్లలమర్రి వేంకట హనుమంతరావు విమర్శకుడు, కవి. సాహిత్యవ్యాసాలు, కథలు, ఏకాంకికలు, ఖండకావ్యాలు రచించారు. వీరి రచనల్లో సాహిత్యసంపద, ఆంధ్రాభ్యుదయం, కాపు పాటలు ముఖ్యమైనవి.



https://amaravathiteacher.com

## చదువుదాం

# ఆంధ్రకేసరి



స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు గారు 1872లో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లా వినోదరాయనిపాలెంలో సుబ్బమ్మ, గోపాలకృష్ణయ్య దంపతులకు పుట్టారు. ఆయన చిన్నప్పటి నుంచే నిజాయితీ, ధైర్యం, దేశభక్తి గలవారు.

ఒకసారి మద్రాస్(ఇప్పటి చెన్నై)లో వందేమాతర ఉద్యమం జరుగుతున్నప్పుడు, బ్రిటిష్ పోలీసులు జనసమూహంపై తుపాకులు ఎత్తారు. అందరూ భయపడి వెనక్కితగ్గారు. అప్పుడు జరిగిన కాల్పులలో పార్థసారథి అనే యువకుడు మరణించాడు. పార్థసారథిని చూసేందుకు ప్రకాశం ముందుకురాగా పోలీసులు కాలుస్తామన్నారు. వారికి ప్రకాశం పంతులుగారు ఎదురు నిలిచి, ముందుకు వెళ్ళి తుపాకీ వైపు ఛాతీ చూపించి "ఇదిగో, కాల్చండి!" అన్నారు.

ఆయన ధైర్యం చూసి, పోలీసులు కూడా భయపడి, గౌరవంతో తుపాకులు క్రిందపెట్టారు. ఆ రోజునుంచి ఆయనకు "ఆంధ్రకేసరి" అనే బిరుదు వచ్చింది. తరువాత ఆయన ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన జీవితం నిబద్ధత, ధైర్యం, దేశసేవకు ఒక ఉదాహరణ. ఆయన న్యాయవాదిగా పనిచేస్తూ, దేశసేవ కోసం తన వృత్తిని వదిలేశారు.

AP SCERT



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1) 'దేశమంటే మట్టి కాదోయ్ – దేశమంటే ________________ ( )

అ) చెట్లు ఆ) పుట్టలు ఇ) మనుషులోయ్ ఈ) నదులు

2) కింది పదాలకు బహువచనాలు రాయండి.

1. పంట : ____________________ 2. దేశం : ____________________

3) 'చెట్టపట్టాల్' పట్టుకోవడం అంటే అర్థాన్ని గుర్తించండి. ( )

అ) గొడవ పడటం ఆ) కలిసిమెలిసి ఉండటం ఇ) విడిపోవటం ఈ) చెట్టు ఎక్కటం

4) కింది పేరాను చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

మా ఊరి చివర ఒక పెద్ద మామిడి చెట్టు ఉంది. వేసవి కాలం రాగానే అది నిండా కాయలు కాస్తుంది. పిల్లలందరూ ఆ చెట్టు కింద ఆడుకుంటారు. ఆ చెట్టు మాకు చల్లని నీడను, తీయని పండ్లను ఇస్తుంది. పక్షులు ఆ చెట్టు మీద గూళ్లు కట్టుకుని నివసిస్తాయి.

i ) మామిడి చెట్టు పిల్లలకు, పక్షులకు ఏవిధంగా ఉపయోగపడుతుంది?

______________________________________________

ii ) పై పేరాలో ద్విత్వ, సంయుక్తాక్షర పదాలను రాయండి.

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|
| గట్టి | శ్రమ |

5) 'దేశమును ప్రేమించుమన్నా' గేయం ఆధారంగా వాక్యాలు రాయండి.

______________________ ______________________

______________________ ______________________

6) మీ ప్రాంతంలో దేశ సైనికునిగా పనిచేస్తున్న లేదా పని చేసిన వ్యక్తి గురించి తెలుసుకొని రెండు వాక్యాలు రాయండి.

______________________________________________

______________________________________________

7) 'భిన్నత్వంలో ఏకత్వం' అనే భావం తెలియజేస్తూ దేశం గురించి రెండు వాక్యాలు రాయండి.

______________________________________________

______________________________________________

AP SCERT



https://amaravathiteacher.com

# 4 పరివర్తన

X4W2B7

**అభ్యసన ఫలితాలు :**

- పరివర్తన కథను సొంతమాటల్లో చెప్పగలరు. (CG1)
- ఆధారాలతో కథను ఊహించి రాయగలరు. (CG3)
- అనుకరణపదాలను, నామవాచక పదాలను రాయగలరు. (CG4)
- సీతాకోకచిలుక పరిణామక్రమం తెలుసుకోగలరు. ఇతర సమాచారం గ్రంథాలయం నుండి చదవగలరు. (CG5)
- పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకోగలరు. ప్రశ్నలకు జవాబులు రాయగలరు. (CG2)



## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి





AP SCERT

1. చిత్రాన్ని చూడండి. చిత్రంలో పిల్లలు ఏయే ఆటలు ఆడుతున్నారో చెప్పండి?
2. మీకు తెలిసిన ఆటల గురించి చెప్పండి.

## కవి పరిచయం

### వేంకట పార్వతీశ కవులు




**బాలాంత్రపు వేంకటరావు**

జననం: 1880 మరణం: 1955

తల్లిదండ్రులు : సూరమ్మ, వేంకట నరసింహం

జన్మస్థలం : మల్లాము, తూర్పుగోదావరి జిల్లా

**ఓలేటి పార్వతీశం**



జననం: 1882 మరణం: 1970

తల్లిదండ్రులు : వెంకమ్మ, అచ్యుతరామయ్య

జన్మస్థలం : పిఠాపురం, తూర్పుగోదావరి జిల్లా



https://amaravathiteacher.com

# పరివర్తన

ఆ అబ్బాయి పేరు రాము. ఆటలంటే అతనికి ఇష్టం. రాము తండ్రి ఊళ్ళో బాగా డబ్బున్న వ్యక్తి. పెద్ద ఇల్లు కూడా ఉంది. ఆ ఇంట్లో రాము చదువుకోవడానికి ఒక గది కూడా ఉంది.

రాముకు బద్ధకం ఎక్కువ. చదువంటే శ్రద్ధ తక్కువ. గదిలో పుస్తకాలు ఎక్కడివక్కడ చిందర వందరగా పడేస్తాడు. ఆరోజు ఆలస్యంగా నిద్ర లేచాడు.



ఇంతలో వంటగదిలోనుంచి వాళ్ల అమ్మ గొంతు వినిపించింది. "బాబూ! రాము! చుట్టుపక్కల పిల్లలు అందరూ బడికి వెళ్ళిపోతున్నారు. నువ్వు కూడా త్వరగా తయారయ్యి బడికి వెళ్ళు" అంది.

కాసేపటి తర్వాత పుస్తకాల సంచి భుజానికి తగిలించుకొని బయలుదేరాడు. కొంత దూరం నడిచే సరికి దారిలో ఉన్న మామిడి తోటలోకి వెళ్ళాలి అనిపించింది. వెంటనే దారి మళ్ళాడు రాము.

మామిడి తోటకు చేరుకున్నాడు. పారుతున్న నీళ్ళ గలగలలు, పక్షుల కిలకిలలు, వాటి రెక్కల టపటపలతో పచ్చని ప్రకృతి ఆహ్లాదంగా ఉంది.

రాముకు ఎంతో సంతోషంగా ఉంది. అక్కడున్న పక్షులతో ఆడుకోవాలి అనిపించింది. చెట్టు కొమ్మపైన కాకి కన్పించింది 'కాకీ! కాకీ! మనం ఆడుకుందామా?' అని అడిగాడు.



దానికి కాకి 'అయ్యో బాబూ! రానున్నది వానాకాలం. అసలే నాకు గూడు లేదు. ఒక్కొక్క పుల్లను తెచ్చుకొని శ్రమించి గూడు కట్టుకుంటున్నాను. నీతో ఆడడం కుదరదు' అని చెప్పి ఎగిరిపోయింది. రాము చిన్నబుచ్చుకున్నాడు.

ఇంతలో అక్కడున్న పువ్వులపై వాలుతున్న తేనెటీగ కనిపించింది. రాము ముఖంలో ఆనందం. తేనెటీగను పలకరించాడు. 'తేనెటీగా! తేనెటీగా! మనం ఆడుకుందామా!' అని ఆసక్తిగా అడిగాడు.


AP SCERT




https://amaravathiteacher.com

రాము మాటల్ని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూనే "నాకు అంత తీరిక లేదు బాబూ! పూలనుంచి తేనెను సేకరిస్తున్నాను. పూలు తొందరగా వాడిపోతాయి. నాకు చాలా పని ఉంది" అని తేనెటీగ ఎగిరిపోయింది.

రాము దిగులు పడ్డాడు. ఇంతలో ఎదురుగా చీమ కనిపించింది. 'చీమా! చీమా! మనం ఆడుకుందామా!' అని ఆత్రంగా అడిగాడు.





"బాబూ! ఇది నేను గింజలు సేకరించుకునే కాలం. ఇప్పుడు సేకరించుకోకపోతే, రానున్నది వానా కాలం. అప్పుడేం తింటాం? ఇప్పుడు కష్టపడి గింజలు సేకరించి దాచుకుంటే అప్పుడు సుఖంగా ఉండొచ్చు" అంటూ గింజను మోసుకుని పోయింది.

అదేమిటి! నాతో ఎవరూ ఆడుకోటానికి రావటం లేదు అని రాము అక్కడే కూర్చొని ఆలోచించసాగాడు. 'కాకి, తేనెటీగ, చీమ వాటి పనిలో అవి ఉన్నాయి కదా! నాకిప్పుడు ఉన్నపని బడికి వెళ్ళి చదువుకోవడమే కదా? నేనెందుకు బడికి వెళ్ళకుండా ఇలా వ్యర్థంగా తిరుగుతున్నాను. నేను బడికి వెళతాను' అని అనుకున్నాడు. వెంటనే కింద పడి వున్న పుస్తకాల సంచిని ఇష్టంగా చేతిలోకి తీసుకున్నాడు. మళ్ళీ బడికి వెళ్ళే దారిలోకి వచ్చాడు. ఎదురుగా బడి ఆత్మీయంగా కనిపిస్తోంది.



https://amaravathiteacher.com

## పదాలు-అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పరివర్తన | = | మార్పు | ఆత్మీయంగా | = | ప్రేమగా |
| చిందర వందర | = | క్రమపద్ధతిలో లేకపోవడం | చిన్నబుచ్చుకొను | = | నిరాశపడు |
| ఆహ్లాదంగా | = | సంతోషంగా | శ్రమించు | = | కష్టపడు |
| ఆసక్తిగా | = | ఇష్టంగా | వ్యర్థంగా | = | పనికిరాకుండా |

## ఇవి చేయండి

### వినడం - ఆలోచించి మాట్లాడటం

1. పరివర్తన కథను సొంత మాటల్లో చెప్పండి.
2. రాము మామిడితోటలో ఎవరెవరితో మాట్లాడాడు?
3. కాకి, తేనెటీగ, చీమలు రాముతో ఆడుకోవటానికి ఎందుకు రానన్నాయి?
4. బడికి వెళ్ళే సమయంలో ఆడుకోవడానికి రమ్మని నీ స్నేహితులు నిన్ను పిలిస్తే నీవేమంటావు?

### చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.**

రాము బడికి వెళ్ళకుండ తోటలోకి ఆడుకోవడానికి వెళ్ళాడు. అక్కడ కాకి, చీమలు కనిపించాయి. "కాకి! కాకి! మనం ఆడుకుందామా!" అని అడిగాడు. దానికి కాకి "అయ్యోబాబూ! రానున్నది వానాకాలం. అసలే నాకు గూడులేదు. ఒక్కొక్క పుల్లను తెచ్చుకొని శ్రమించి గూడు కట్టుకుంటున్నాను. నాకు చాలా పని ఉంది! నీతో ఆడడం కుదరదు' అని ఎగిరిపోయింది. "చీమా! చీమా! మనం ఆడుకుందామా!" అని ఆత్రంగా అడిగాడు. "బాబు! రానున్నది వానాకాలం ఇప్పుడు గింజలు సేకరించుకోక పోతే, రాబోయే కాలంలో సుఖపడలేము" అని గింజను మోసుకుపోయింది. అదేంటి నాతో ఎవరూ ఆడుకోవడానికి రావడంలేదని రాము ఆలోచించసాగాడు.



AP SCERT



https://amaravathiteacher.com

1. రాముతో ఆడుకోవడానికి ఎవరు రానన్నారు? ( )

అ) చీమ, కాకి ఆ) కాకి, పిచ్చుక ఇ) పావురం, గద్ద ఈ) పైవి ఏవి కావు

2) కాకి, చీమ రాబోయే ఏ కాలం కోసం భయపడుతున్నాయి? ___________________

3) 'శ్రమించు' అనే పదానికి అర్థం గుర్తించి ' ◯ ' చుట్టండి

ఆలస్యం, నిదానం, కష్టపడు, బద్ధకం

4) కాకి, చీమ మాటల ద్వారా రాము ఏమి ఆలోచించి ఉంటాడు?

జ. ________________________________________________________________

________________________________________________________________

**ఆ) పాఠంలోని అనుకరణ పదాలు గుర్తించి, రాయండి, ఇలాంటి మరికొన్ని పదాలు రాయండి.**

ఉదా॥ గలగల

___________ ___________ ___________ ___________

___________ ___________ ___________ ___________

___________ ___________ ___________ ___________

## పదజాలం

**ఇ) కింది పదాలను చదవండి. వేరుగా ఉన్నదాని కింద గీత గీయండి.**

1. కాకి, కోయిల, పాము, పిచ్చుక
2. బొద్దింక, చీమ, ఈగ, ఏనుగు
3. కుక్క, పిల్లి, దోమ, గేదె
4. గులాబీ, టమాట, బెండకాయ, పొట్లకాయ



## స్వీయరచన

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. పాఠంలోని పక్షి పేరేమిటి?
2. మీకు తెలిసిన పుష్పాల పేర్లను రాయండి.
3. కాకి, చీమ, తేనెటీగల ద్వారా ఏమి గ్రహించారు?

AP SCERT



https://amaravathiteacher.com

4. రాము వెళ్ళిన మామిడి తోట ఎలా ఉంది?
5. కాలాన్ని ఎందుకు వృథా చేయకూడదు?
6. నువ్వే రాము అయితే ఏం చేస్తావు?

## సృజనాత్మకత

**ఖాళీలలో సరైన పదాన్ని ఉంచి కథను ఊహించి రాయండి.**

ఒకరోజు కాకికి ________ ముక్క దొరికింది. అది నక్క చూచి, ఆ ముక్కను ________ అనుకుంది. కాకిని బాగా ________ కాకి పొంగిపోయి ________ అన్నది. కాకి నోటిలో ముక్క ________ నక్క ________ తీసుకొని చక్కా పోయింది.



______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

AP SCERT

## ప్రశంస

అందరికి చదువు అవసరం. చదువు విజ్ఞానంతో పాటు వివేకాన్ని కూడా పెంచుతుంది కదా! చదువు విలువ తెలుసుకున్న వారిని మీరు ఎలా అభినందిస్తారు?






https://amaravathiteacher.com

## భాషాంశాలు

అ) కింది పేరాను చదవండి. (. ,) గుర్తులను సరైన చోట గుర్తించండి. అలాగే నామవాచక, సర్వనామ పదాలు గుర్తించండి. పట్టికలో రాయండి.




రఘు వర్షిణి ఆయేషా ఆసిఫ్ మీరా హర్షిత మేరీ సంతోష్ జంతు ప్రదర్శనశాలకు వెళ్ళారు వాళ్ళు అక్కడ సింహం పులి ఏనుగు జిరాఫీ కోతి నెమలి రామచిలుక పావురం నిప్పుకోడి మొదలైన జంతువులను పక్షులను చూశారు వారందరూ వాటిని చూసి ఆనందించారు జంతు ప్రదర్శనశాల ముందు ఉన్న బండిపై జామ బత్తాయి అరటిపండ్లు చూశారు అవి కొని తిన్నారు ఆటో ఎక్కి ఇంటికి వచ్చారు.

మనుషుల పేర్లు, వస్తువుల పేర్లు, జంతువుల పేర్లు, పక్షుల పేర్లు, ప్రదేశాల పేర్లు... మొ॥ పేర్లను తెలియజేసే వాటిని **నామవాచకాలు** అంటారు. ఉదా: అమరావతి, చిలుక, పెన్నా నది... నామవాచకాలకు బదులుగా ఉపయోగించే వాటిని **సర్వనామాలు** అంటారు.

ఉదా : అతడు, ఆమె, అది, వారు, అవి మొ॥.

| నామవాచకాలు | | | | సర్వనామాలు |
|---|---|---|---|---|
| మనుషులు | జంతువులు | పక్షులు | పండ్లు | |
| ఉదా: రఘు | సింహం | పావురం | జామ | అవి |
| | | | | |
| | | | | |
| | | | | |

ఆ) కింది వాక్యాలను చదవండి. విరామచిహ్నాలను పాటిస్తూ వాక్యాన్ని రాయండి.

1. కాకి తేనెటీగ చీమ వాటి పనిలో అవి ఉన్నాయి

జ. ______________________________

2. నామవాచకాన్ని, సర్వనామాన్ని ఉపయోగించి ఒక వాక్యాన్ని రాయండి.

జ. ______________________________



https://amaravathiteacher.com

## ప్రాజెక్టు పని


**మీ పాఠశాల వివరాలు సేకరించి రాయండి. ప్రదర్శించండి.**

## దీనిని కూడా తెలుసుకోండి

### గొంగళి పురుగు సీతాకోకచిలుకగా మారే క్రమం

పిల్లలూ!

సీతాకోకచిలుక ఆకుల మీద చిన్నచిన్న గుడ్లు పెడుతుంది. వాటిలో చిన్న చిన్న పురుగుల్లాంటి గొంగళి పురుగులు వస్తాయి. వీటినే 'లార్వా' అని కూడా పిలుస్తారు. అవి ఆకులను తింటూ వేగంగా పెరుగుతాయి. అవి సురక్షితంగా ఆకుల కింద ఒక ప్యూపాను తయారు చేసుకుంటాయి. అందులో నిద్రపోతాయి. కొన్ని రోజులపాటు వాటి శరీరంలో మార్పులు జరుగుతాయి. అవి అందమైన రంగురంగుల రెక్కలు తొడిగిన తర్వాత ప్యూపాలను పగలగొట్టుకొని బయటకు వస్తాయి. పూలపై ఎగురుతూ తేనె పీల్చుకుంటూ కనిపిస్తాయి. ఇదే సీతాకోకచిలుకల పరిణామ క్రమం.



AP SCERT



https://amaravathiteacher.com


## పాడుదాం..


# చాలిక చాలు



AP SCERT

రంగుల బొమ్మలు చాలిక చాలు
రోదసియాత్రకు పంపిద్దాం !

లక్కపిడతలు చాలిక చాలు
లోకం గెలిచి రమ్మందాం!

కుచ్చుల బొమ్మలు చాలిక చాలు
కరాటే విద్యలూ నేర్పిద్దాం!

అలంకరణలూ చాలిక చాలు
చదువూ ధైర్యమే తన అందం!


మా పాపకు అందం తన లక్ష్యం
మా ఇంటికి వెలుగు తన లక్ష్యం!



https://amaravathiteacher.com

## చదువుదాం

# కాగితం పువ్వు



రాధ తోటలో ఆడుకుంటూ ఉంది. ఆమె రంగు రంగుల కాగితాలతో ఒక పువ్వు తయారుచేసింది. ఆమె దాన్ని ఒక గులాబి పువ్వుకు గర్వంగా చూపించింది. “ఈ పువ్వు చూడు, నీ కంటే ఎంత అందంగా ఉందో అన్నది”.

అప్పుడు గులాబి నవ్వుతూ “నీ చేతిలోని పువ్వు అందంగా ఉంది, కానీ సువాసన రాదు. నా సువాసనను మనుషులు దూరం నుంచే అనుభవిస్తారు. అది వాళ్లను సంతోష పరుస్తుంది. ఆనందంగా నా దగ్గరకు చేరుతారు”అన్నది.

రాధ ఆలోచనలో పడింది. “అందం కృత్రిమంగా వచ్చే రూపంలో కాదు, సహజత్వంలో ఉంటుంది” ఆమె మనసులో ఒక మెరుపు మెరిసింది.

**నీతి : కంటికి కనబడే రూపం కంటే సహజంగా వికసించే మంచితనం గొప్పది.**



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1) కింద గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి.

చిన్నప్పుడు స్నేహితులంతా <u>చెట్టపట్టాలేసుకొని</u> తిరిగేవాళ్ళము. ( )

అ) చెట్టు ఆ) చేయి ఇ) కలిసి ఈ) పుట్ట

2) ఈకింది వాక్యములో అనుకరణ శబ్దాలను రాయండి.

గలగల పారే సెలయేరు, గణగణ మ్రోగే బడిగంట నాకు చాలా ఇష్టం.

జ. ______________________________

3) కింది ప్రశ్నార్థక పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.

అ) ఎవరు? ______________________________

ఆ) ఎప్పుడు? ______________________________

4) కింది పేరాను చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

సూర్యుడు మనకు వెలుతురును, వేడిని ఇస్తాడు. ఉదయం తూర్పున ఉదయించి, సాయంత్రం పడమరన అస్తమిస్తాడు. సూర్యుడి వల్లే చెట్లు ఆహారాన్ని తయారు చేసుకుంటాయి. సూర్యుడు లేకపోతే భూమి అంతా చీకటిగా ఉంటుంది.

i) పై పేరా ద్వారా ఆహారం దేని ద్వారా తయారవుతుంది?

జ. ______________________________

ii) "సూర్యుడు లేకపోతే భూమి అంతా చీకటిగా ఉంటుంది." అని ఎందుకు అంటారు? సూర్యుడు మనకు ఎందుకు ముఖ్యం?

జ. ______________________________

______________________________

5) ఖాళీలలో సరైన పదాన్ని ఉంచి, కథను ఊహించి రాయండి.

ఒకరోజు కాకికి __________ ముక్క దొరికింది. అది నక్క చూసి ఆ ముక్కను __________ అనుకుంది. కాకిని బాగా __________ కాకి పొంగిపోయి __________ అన్నది. కాకి నోటిలో ముక్క __________ నక్క __________ తీసుకొని చక్కగా వెళ్ళి పోయింది.

7) నీకు ఏ పెంపుడు జంతువు అంటే ఇష్టం? దానిని ఎలా సంరక్షిస్తావు?

______________________________

8) నీవు దారిలో వెళుతున్నప్పుడు ఒక పక్షి గాయంతో పడి ఉంది. అప్పుడు నీవు ఏమి చేస్తావు?

______________________________

AP SCERT



https://amaravathiteacher.com

# 5 సత్య మహిమ

**అభ్యసన ఫలితాలు :**

- సత్య మహిమ గేయ కథను రాగ, భావయుక్తంగా పాడగలరు. (CG1)
- పదాలకు అర్థాలు రాసి సొంత వాక్యాలలో రాయగలరు. (CG4)
- గేయ సారాంశాన్ని రాయగలరు. క్రియా పదాలను ఉపయోగించి వాక్యాలు రాయగలరు. (CG3)
- అడవులు మానవులకు ఏ విధంగా ఉపయోగపడతాయో పాఠశాల గ్రంథాలయం ద్వారా తెలుసుకోగలరు. (CG5)
- పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకోగలరు. ప్రశ్నలకు జవాబులు రాయగలరు. (CG2)

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి



1. చిత్రంలో ఏమేమి ఉన్నాయి?
2. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?
3. చిత్రంలో పిల్లలు ఏమి చేస్తున్నారు?
4. చిత్రంలో బాలుడు ఉపాధ్యాయురాలితో ఏం మాట్లాడుతున్నాడో ఊహించి చెప్పండి.

## కవి పరిచయం

**అవధాని రమేష్ కాలం : 20వ శతాబ్దం**




ఈ గేయకథ అవధాని రమేష్‌గారి రచన 'గుజ్జనగూళ్ళు' నుండి తీసుకోబడింది. ఈయన ఆంధ్ర రాష్ట్రంలోని కర్నూలు జిల్లా అవుకు అగ్రహారంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు సుబ్రహ్మణ్యశాస్త్రి, సావిత్రమ్మ. ఈయన రచనలు 'కాసులపేరు', 'ప్రతీకారం', 'మూడు మంచి కథలు'.



https://amaravathiteacher.com

# సత్య మహిమ



ఒక పల్లెటూరిలో
అకలంక చరితుండు
ఆదర్శ్వమాలిన
బీదవా డొకడుండు

కట్టెలతో వాడు
పొట్ట నింపుకొనుచు
సత్య వ్రతంబుతో
నిత్యంబు జీవించు,

ఒక నాడు వాడడవి
ఒక చెట్టు కొట్టుచో
గొడ్డలి చేజారి
పడ్డది నీటిలోన,

అయ్యయ్యో! దైవమా!
అయ్యో కుయ్యో మొఱ్ఱో
నా గొడ్డలే పోయె
నా గతి యింకేమి?

మా నాన్న వస్తాడు
మాకేమో తెస్తాడు
మరి గంజి పోస్తాడు
మమ్ము బ్రతికిస్తాడు

అనుచు తెన్నులు చూచి
కనులొప్ప చెప్పేటి
నా ముద్దు బిడ్డల
మోమెట్లు కనుగొందు?

ఉత్త చేతుల బోయి
తత్తరం బెటు దీర్తు
పిల్లల కడుపగ్గి
చల్లారు నెటు తగ్గి

యీ ఆర్తి యినుమడి
నే దీర్తు నదిపడి
కనివాని దీనత
ఆ నదీ దేవత

చెన్నారు కరుణతో
అన్నాయనుచు బిల్చి
రంగారు వన్నెల
బంగారు గొడ్డలి




https://amaravathiteacher.com


చూపి నీదేనేమొ
చూడుమా యని పల్కె,
మిరుమిట్లు గొలుపుచు
మెరసెడి గొడ్డలి

తిలకించి యతడనె
తల చేతులాడించి
అది నాది కాదమ్మ
అది నాది కాదు

నాది కానిది నేను
మది కోరనోయమ్మ,
ఈ మొగంబుల కేమి?
ఈ మిసిమి పసలేమి?

వెంటనే ఆ దేవి
వెండి గొడ్డలి చూప
అది గూడ నాది కా
దని వాడు తల త్రిప్పె!





ఇనుపగొడ్డలి తీసి
ఇది చూడుమా యన్న
వాడు నాదే యంచు
వేడె తన కిమ్మంచు,

వాని సత్యానికి
వాని ధర్మానికి
వాని నిరాశకు
ఆ దేవి కరుణించి,

బంగారు గొడ్డలిని
వెండి గొడ్డలియును
బహుమానముగ నిచ్చి
పంపించె దీవించి.



AP SCERT
https://amaravathiteacher.com

## పదాలు -అర్థాలు

| | | | |
|---|---|---|---|
| మహిమ | = గొప్పతనం | కని | = చూసి |
| అకలంక | = మచ్చలేని, చెడుగుణాలు లేనట్టి | దీనత | = దారిద్ర్యం |
| చరితుండు | = చరిత్ర కలవాడు; ప్రవర్తన కలవాడు | కరుణ | = దయ, జాలి |
| సత్యవ్రతంబు | = ఎల్లవేళలా నిజం చెప్పే వ్రతం | మిరుమిట్లు | = మెరుగులు |
| నిత్యంబు | = ఎల్లప్పుడు | తిలకించి | = చూసి |
| గతి | = విధానం, గమనం (జీవితం గడిచే విధానం) | మది | = మనసు, బుద్ధి |
| తెన్నులు చూచి | = ఎదురు చూసి | మిసిమి | = నూతన కాంతి |
| మొగంబు | = ముఖము | బహుమానం | = కానుక |
| తత్తర | = గాబరా | వన్నె | = అందం; రంగు |
| ఆర్తి | = దుఃఖం | చెన్ను | = అందం |
| ఆదర్వు | = ఆధారం, పోషణ | ఇనుమడి | = రెట్టింపు |

AP SCERT

## భావం

ఒక పల్లెటూరిలో కల్లాకపటం లేని ఒక బీదవాడు ఉండేవాడు. అతను కట్టెలు కొట్టి అమ్ముకొని సత్యాన్ని చక్కగా పాటిస్తూ జీవించేవాడు. ఒక రోజు అతను అడవిలో నది ఒడ్డున చెట్టు కొడుతుంటే గొడ్డలి చేతిలో నుంచి జారి నీటిలో పడింది.

"అయ్యో! దేవుడా! నా గొడ్డలి నీళ్ళల్లో పడింది. నేనెట్లా బతకాలి. 'నాన్న డబ్బులు తెస్తాడు, అమ్మ వంటచేసి మాకు పెడుతుంది' అని నా పిల్లలు ఎదురుచూస్తూ ఉంటారు. నేను వట్టిచేతులతో వెళ్తే వారికి ఆకలి ఎలా తీరుతుంది?" అని బాధపడ్డాడు.



అతని బాధ చూసి నదీదేవతకు మనస్సు కరిగింది. సాయం చేయాలనుకొని ఆ నదిలో ప్రత్యక్షం అయింది. నదిలోనుంచి ఒక బంగారు గొడ్డలి తీసింది. "ఈ గొడ్డలి నీదా?" అని అడిగింది. అతను "కాదమ్మా! ఇది నాది కాదు. నా వంటి పేదవానికి బంగారు గొడ్డలి ఎందుకుంటుంది?" అని చెప్పాడు. దేవత మళ్ళీ నదిలోనుంచి ఒక వెండి గొడ్డలి తీసింది. "ఈ గొడ్డలి నీదా?"

"కాదమ్మా, ఇది కూడా నాది కాదు" అని అతను బదులు చెప్పాడు.

దేవత ఇనుప గొడ్డలి తీసింది. "ఇది నీదా?" అని అడిగింది. "ఇదేనమ్మా నాది" అంటూ చేతులు జాపాడు.

నదీదేవత అతని నిజాయితీని మెచ్చుకుని, అతని ఇనుప గొడ్డలిని అతనికి ఇచ్చింది. అంతేకాకుండా బంగారు గొడ్డలినీ, వెండి గొడ్డలినీ కూడా అతనికి బహుమతిగా ఇచ్చి, దీవించి పంపించింది.



https://amaravathiteacher.com

## ఇవి చేయండి

### వినడం - ఆలోచించి మాట్లాడటం


1. గేయాన్ని రాగయుక్తంగా పాడండి.
2. గేయ కథలో నదీదేవత ఏయే గొడ్డళ్లను ఇచ్చిందో చెప్పండి?
3. కట్టెలు కొట్టేవాడు బంగారు గొడ్డలి ఎందుకు తీసుకోలేదో చెప్పండి?
4. కట్టెలు కొట్టేవాడి స్థానంలో మీరుంటే ఏ గొడ్డలి తీసుకుంటారు? ఎందుకు?
5. కట్టెలు కొట్టేవాడిని మెచ్చుకున్న నదీదేవత బహుమతిగా ఏమి ఇచ్చింది?

### చదవడం - వ్యక్తపరచడం

**కింది పదాలను సరైన ఖాళీలలో రాయండి.**

మేత    పాలిచ్చి    మెలగాలో    పంజా    తల్లిని    సత్యసంధత    లేగదూడ

ఒక ఊరిలో ఒక ఆవు ఉండేది. అది సాధుజంతువు. ఒకనాడు ఆ ఆవు అడవిలో ______ మేస్తుండగా, ఆకలితో ఉన్న పులికంట బడింది. ఆవును చూడగానే ఒక్కసారిగా ________ విసరబోయింది. అప్పుడు ఆవు తనకో __________ ఉందని బుద్ధులు నేర్పి వస్తానని ప్రాధేయపడింది. మొదట పులి ఒప్పుకోలేదు. చివరకు సరే నంది. ఆవు ఇంటికి వెళ్ళి బిడ్డకు ________ ఇతరులతో ఎలా _______ బుద్ధులు నేర్పి, పులి దగ్గరకు వెళ్ళింది. దూడ కూడా ____________ అనుసరించింది. తల్లీబిడ్డల ప్రేమాభిమానాలు, ఆవు ________ కు పులి మెచ్చి వాటిని విడిచిపెట్టి, నీ బిడ్డతో హాయిగా బతకమని చెప్పింది.



**పై కథ ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. ఆవుకు పులి ఎక్కడ ఎదురుపడింది? (   )

   అ) పొలంలో    ఆ) అడవిలో    ఇ) ఊరిలో    ఈ) దారిలో

2. ఆవు పులితో ఏమని చెప్పింది? ______________________

3. పులి ఆవును ఎందుకు విడిచి పెట్టింది? ______________________



APSCERT
https://amaravathiteacher.com

## పదజాలం

**ఆ) కింది పదాలకు బహువచన రూపాలు రాసి, సొంతవాక్యాలు రాయండి.**



1. చెట్టు : చెట్లు

   ఉదా॥ చెట్లు మనకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి.

2. బహుమానం : ______________

   ________________________________________________

3. దేవత : ______________

   ________________________________________________

4. పిల్లవాడు : ______________


   ________________________________________________

5. నది : .______________

   ________________________________________________

## స్వీయరచన

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**



1. నదీదేవత పేదవాడితో ఏమని పలికింది?
2. పేదవానికి నదీదేవత బహుమతిగా ఏమిచ్చింది?
3. పేదవాడు ఎలాంటివాడు? నాలుగు వాక్యాలు రాయండి.
4. పేదవాడు ఎందుకు బాధపడ్డాడు?
5. గేయం ఆధారంగా 'సత్య మహిమ' కథను సొంత మాటలలో రాయండి.
6. పేదవాని స్థానంలో నీవు ఉంటే నదీదేవత వద్ద ఏమి కోరుకుంటావు? ఎందుకు?

AP SCERT



https://amaravathiteacher.com

## సృజనాత్మకత

**కింది కథను పొడిగించి రాయండి.**




విజయ్ బడికి బయలుదేరాడు. దారిలో బస్టాండ్ వద్ద తాతగారిని చూశాడు.

"ఏం తాతా! ఇక్కడున్నావు?" అని అడిగాడు.

"నాయనా! నన్ను రోడ్డు అవతల శివాలయం వీధి వరకు దాటిస్తావా?' అని అడిగాడు తాత.

"తప్పకుండా తాతా!" అన్నాడు విజయ్.

"తాతా! మీరు రోడ్డుకు అవతల ఎక్కడ ఉంటారు?"

"శివాలయం వీధిలో ఉంటాను నాయనా!"

విజయ్, తాతను రోడ్డు అవతలకు దాటించాడు. తాత బస్టాండ్‌లో గొడుగు మరిచిపోయిన విషయాన్ని విజయ్ గమనించాడు. అప్పుడు విజయ్ ______________________________

______________________________

______________________________

______________________________

## ప్రశంస

**పాఠశాలలో కార్తీక్‌కి ఎవరిదో పుస్తకం దొరికింది. కార్తీక్ పుస్తకాన్ని ఉపాధ్యాయుల ద్వారా ఆ విద్యార్థికి ఇచ్చాడు. నీవైతే కార్తీక్‌ని ఏమని అభినందిస్తావు?**

## భాషాంశాలు

**అ) కింది వాక్యాలు చదవండి.**

1. రాజు, రాము తోటకు వెళ్ళారు.
2. మామిడికాయలు కోసారు.
3. ఇంటికి తెచ్చారు.
4. అమ్మకు ఇచ్చారు.

పై వాక్యాలలో వెళ్ళారు, కోసారు, తెచ్చారు, ఇచ్చారు లాంటి పదాలు పనులు జరగడాన్ని తెలియజేస్తున్నాయి. ఇలాంటి పదాలను **క్రియాపదాలు** అంటారు.

AP SCERT



https://amaravathiteacher.com

**కింది వాక్యాలలో క్రియాపదాలు గుర్తించి గీత గీయండి.**



ఉదా : మా నాన్న బొమ్మలు కొన్నాడు.

1. పిల్లలందరు ఆటలు ఆడారు.
2. అత్త ఉత్తరం రాసింది.
3. శ్రీజ నాట్యం చేసింది.
4. తరుణ్ చిత్రం గీసాడు.
5. మురళి పాటలు పాడాడు.

**ఆ) కింది ఖాళీలను క్రియాపదాలతో పూరించండి.**

1. గీత కవితలు ______________
2. హర్షిత చిత్రాలు ______________
3. చంద్ర అన్నం ______________
4. రాబర్ట్ సైకిల్ ______________
5. సలీమ్ పాటలు ______________




## ప్రాజెక్టు పని

**మీ పాఠశాల గ్రంథాలయం నుండి ఏదైనా ఒక కథల పుస్తకం తీసుకొని, వాటిలో క్రియా పదాలున్న వాక్యాలను రాయండి. ప్రదర్శించండి.**



## దీనిని కూడా తెలుసుకోండి



గేయంలో పేదవాడు అడవిలో కట్టెలు కొట్టుకొని జీవించాడు కదా! అడవిలో జీవించే ప్రజలు అక్కడ దొరికే కుంకుడుకాయలు, తేనె, కరక్కాయలు మొదలైనవి సేకరించి, అమ్ముకొని జీవిస్తారు. అడవులలో అనేక క్రూరమృగాలు, రకరకాల పక్షులు నివసిస్తాయి. అడవులలో ఎన్నో రకాల వృక్షాలు పెరుగుతాయి. మానవులకు ఉపయోగపడే వివిధ రకాల ఔషధాలు, మూలికలు లభిస్తాయి. అడవులు ఉంటేనే వర్షాలు పడతాయి. నేల కోతను కూడా అడవులు అరికడతాయి. జంతువులకు, మానవులకు ఇంకా ఏ విధంగా అడవులు ఉపయోగపడతాయో మీ పాఠశాల గ్రంథాలయం ద్వారా తెలుసుకోండి.

AP SCERT



https://amaravathiteacher.com

## పాడుదాం..

# పిల్లల్లారా - పాపల్లారా

పిల్లల్లారా... ఊ... పాపల్లారా... ఊ...
రేపటి భారత పౌరుల్లారా... ఊ...
పెద్దలకే ఒక దారిని చూపే పిన్నల్లారా... ఊ... పాపల్లారా
పిల్లల్లారా... ఊ... పాపల్లారా... ఊ...



మీ కన్నుల్లో పున్నమి జాబిల్లి ఉన్నాడు
ఉన్నాడు పొంచున్నాడు
మీ మనసుల్లో దేవుడు కొలువై ఉన్నాడు
ఉన్నాడు అతడున్నాడు.
మీ కన్నుల్లో॥
భారత మాతకు ముద్దుల పాపలు మీరేలే 'మీరేలే'2॥
అమ్మకు మీపై అంతులేని ప్రేమేలే 'ప్రేమేలే' 2"
పిల్లల్లారా... ఊ... పాపల్లారా... ఊ...

భారతదేశం ఒకటే ఇల్లు
భారతమాతకు మీరే కళ్ళు 'మీరే కళ్ళు' 2॥
జాతి పతాకం పైకెగరేసి
జాతి గౌరవం కాపాడండి
బడిలో బయట అంతా కలిసి
భారతీయులై మెలగండి 2॥
కన్యాకుమారికి కాశ్మీరానికి
అన్యోన్యతను పెంచండి
వీడని బంధం వేయండి
పిల్లల్లారా... ఊ... పాపల్లారా... ఊ...

### కవి పరిచయం :



**దాశరథి కృష్ణమాచార్య (1925 - 1987)**
మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరులో జన్మించారు. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని సగర్వంగా ప్రకటించిన కవి. సినీ గీత రచయిత. అగ్ని ధార, మహాంధ్రోదయం, రుద్రవీణ మొదలగు కావ్యాలు రచించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత.



https://amaravathiteacher.com

## చదువుదాం

# చిన్ననాటి దుర్గాబాయి



దుర్గాబాయ్ దేశముఖ్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. ఆమె చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలు పంచుకుంది. తన 12 యేండ్ల వయసులో తల్లి సహాయంతో ఆమె రాజమండ్రిలో బాలికలకు, హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించింది. తెలుగుగడ్డపై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకుని 12 ఏళ్ళ వయసులోనే ఆమె విరాళాలను సేకరించి ఆయనకు అందజేసింది. ఆ సందర్భంలో గాంధీ ఆమె చేతి బంగారు గాజులను చూసి, "నీ చేతి బంగారు గాజులను కూడా స్వాతంత్ర్య సమర నిధికి విరాళంగా ఇచ్చేస్తావా?" అని అడిగారు. వెంటనే మారు ఆలోచన లేకుండా తన చేతులకు ఉన్న బంగారు గాజులను తీసి స్వాతంత్ర్యోద్యమానికి విరాళంగా అందించింది దుర్గాబాయి. 1923లో కాకినాడలోని కాంగ్రెస్ సభలకు దుర్గాబాయ్ వాలంటీరుగా పనిచేస్తోంది. టికెట్ లేని వారిని సభలోనికి అనుమతించవద్దని ఆమెకు ఆదేశం ఇచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ ఆ సభలో ప్రసంగించవలసి ఉంది. నెహ్రూ దుర్గాబాయి నిలుచున్న ద్వారం నుంచి లోపలికి పోబోయారు. "మీరు టిక్కెట్ చూపించి లోపలికి వెళ్ళండి" అంది దుర్గాబాయి. "నా దగ్గర టిక్కెట్ లేదే....!" అన్నారు నెహ్రూ.




"ఆయన ఎవరనుకున్నావు? జవహర్‌లాల్ నెహ్రూ. సభలో ప్రసంగించాల్సి ఉంది. లోనికి పోనివ్వు", అన్నారు నిర్వాహకులు. "ఎవరైతే నాకేం? టికెట్ లేనిదే లోనికి పోనివ్వకూడదని మాత్రమే నాకు ఆదేశం ఉంది" చెప్పింది దుర్గాబాయి. నిర్వాహకులు నెహ్రూకు టికెట్ కొని ఇచ్చాక మాత్రమే అనుమతించింది. తన కర్తవ్య నిర్వహణకుగాను ఆయన నుండి ప్రశంసలను పొందింది.

గాంధీగారి ఆంధ్రరాష్ట్ర పర్యటనలలో ఆయన హిందీ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించింది. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు అయ్యింది. స్వాతంత్ర్య సమరకాలంలో ఉద్యమాల్లో పాల్గొని విరామ సమయాల్లో విద్యాభ్యాసం చేసి ఎంఎ, బిఎల్, బిఎ ఆనర్స్ చేసి న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచింది. కర్తవ్య నిర్వహణలో, తాను నమ్మిన దానిని ఆచరించడంలో దుర్గాబాయిది ముక్కుసూటితనం అని చెప్పవచ్చు.

AP SCERT



https://amaravathiteacher.com

## నేనేమి నేర్చుకున్నాను?

1) కట్టెలు కొట్టేవాడికి నదీ దేవత చివరగా ఏ గొడ్డలి ఇచ్చింది? ( )

అ) బంగారం ఆ) వెండి ఇ) ఇనుము ఈ) అన్నీ

2) 'వెలవెలబోవు' అంటే : ____________________

3) 'దేవత' కట్టెలు కొట్టేవాడిని ఎందుకు మెచ్చుకుంది?

____________________

4) కింది పేరాను చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

రవి నా ప్రాణ స్నేహితుడు. మేమిద్దరం ఒకే బడిలో చదువుతాము. రవికి చిత్రలేఖనం అంటే చాలా ఇష్టం. అతను చాలా అందమైన బొమ్మలు గీస్తాడు. నాకు చదువులో ఏవైనా సందేహాలు వస్తే రవి తీరుస్తాడు. మేము సాయంత్రం వేళల్లో కలిసి ఆడుకుంటాము.

i) రవి తన మిత్రుడికి సందేహాలు తీర్చడానికి కారణం?

____________________

ii) ఒక మంచి స్నేహితుడిగా రవి లక్షణాలు ఏమిటి?

____________________

5) కింది పదాలను సరిచేసి వాక్యాలుగా రాయండి.

1. పడిపోయింది/గొడ్డలి/నీటిలో ____________________

2. చెప్పాడు/నిజం/అతడు ____________________

6) 'నిజం గెలుస్తుంది' ఈ కథ ద్వారా మీరు నేర్చుకున్న నీతిని మీ జీవితంలో జరిగిన ఒక సంఘటనతో పోల్చి రాయండి.

____________________

____________________

7) మీ పాఠశాలలో నీతి, నిజాయితీలతో ఉన్న నీ స్నేహితులను ప్రశంసిస్తూ రెండు వాక్యాలు రాయండి.

____________________

____________________

8) మీ ఆటస్థలంలో బంగారు ఉంగరం దొరికితే ఏమి చేస్తావో వివరించండి.

____________________

____________________

9) పేదవాడు నిజాయితీగా ఉండకుండా బంగారు గొడ్డలి తనదే అని చెపితే నదీదేవత ఏ విధమైన సమాధానం ఇస్తుందో ఊహించి రాయండి.

____________________

____________________

AP SCERT



https://amaravathiteacher.com

# భావనా పటం

## 4 వ తరగతి

### CG.1

మౌఖిక భాష నైపుణ్యాలు పెంపొందించుకోవడం, విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకొని, అర్థవంతమైనవాక్యాలతో ఆలోచనాత్మకంగా సమగ్రంగా వ్యక్తీకరించడం

**1.గాంధీ మహాత్ముడు**
గేయాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పాడగలరు.

**2.గోపాల్ తెలివి**
కథను సొంతమాటల్లో చెప్పగలరు.
పాఠాన్ని ధారాళంగా చదవగలరు.

**3. దేశమును ప్రేమించుమన్నా**
తెలుగు తల్లి పాటను పాడగలరు.
అభినయం చేయగలరు.

**4. పరివర్తన**
పరివర్తన కథను సొంతమాటల్లో చెప్పగలరు చాలిక చాలు పాటను పాడగలరు.

**5.సత్య మహిమ**
కథను రాగ, భావ యుక్తంగా పాడగలరు.
పిల్లల్లారా పాపల్లారా పాటను పాడగలరు.

### C.G.2

పరిచిత, అపరిచిత రచనలను చదివి అర్థం చేసుకోవడం, వ్యక్తపరచడం

**1. గాంధీ మహాత్ముడు**
పాఠ్యాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలరు.

**2. గోపాల్ తెలివి**
చిక్కు ప్రశ్న వివేకమంతమైన జవాబు కథను చదువుతారు.

**3. దేశమును ప్రేమించుమన్నా**
ఆంధ్ర కేసరి గురించి సొంతమాటల్లో చెప్పగలరు.

**4. పరివర్తన**
కాగితం పువ్వు కథను సొంత మాటల్లో చెప్పగలరు.

**5. సత్య మహిమ**
కథను సొంతమాటల్లో వ్యక్త పరచగలరు.

### C.G.3

అర్థంచేసుకున్న విషయాలు, అనుభవాలను వ్యక్తపరచడానికి సరళమైన ,అర్థవంతమైన వాక్యాలను రాయగల సామర్థ్యం

**1. గాంధీ మహాత్ముడు**
విరామ చిహ్నాలను(. )సరైన చోట గుర్తించగలరు.

**2.గోపాల్ తెలివి**
విరామ చిహ్నాలు(. ,)ఆశ్చర్యార్థకం(!) ఉపయోగించడం తెలుసుకుంటారు.

**3. దేశమును ప్రేమించుమన్నా**
వాక్య చిహ్నాలు(. , ! )ఉపయోగించటం తెలుసుకుంటారు గేయాన్ని పొడిగించి రాయగలరు.

**4. పరివర్తన**
ఆధారాలతో కథను ఊహించి రాయగలరు.
(. )గుర్తులను సరైన చోట ఉంచగలరు.

**5. సత్య మహిమ**
పదాలకు అర్థాలు రాసి సొంత వాక్యాలలో రాయగలరు. క్రియలను గురించి తెలుసుకుంటారు.

### C.G.5

చదవడంలో ఆసక్తి మరియు అభిరుచులను అభివృద్ధి చేయడం

**1. గాంధీ మహాత్ముడు**
ఉప్పు సత్యాగ్రహం గురించి తెలుసుకుంటారు.

**2. గోపాల్ తెలివి**
పొడవును అంచనా వేయడానికి పూర్వకాలపు కొలతలను పెద్దల ద్వారా తెలుసుకుంటారు.

**3. దేశమును ప్రేమించుమన్నా**
జాతీయ జెండా రంగులు వాటి ప్రాముఖ్యత గురించి వివరించగలరు.

**4. పరివర్తన**
సీతాకోకచిలుక పరిణామక్రమం గురించి తెలుసుకుంటారు.

**5 సత్య మహిమ**
అడవులు మానవులకు ఏ విధంగా ఉపయోగపడతాయో పాఠశాల గ్రంథాలయం ద్వారా తెలుసుకోగలరు.

### C.G.4

వివిధ వనరుల ద్వారా ఇంటి, పాఠశాల అనుభవాల ద్వారా విస్తృతమైన పదసంపదను సంపాదించుట

**1. గాంధీ మహాత్ముడు**
ప్రాసపదాలను గుర్తించగలరు. సరళ పదాలు, గుణింత పదాలు, వాక్యాలు చదవగలరు. నూతన పదాలను సందర్భోచితంగా సొంత వాక్యాలలో ఉపయోగించగలరు.

**2 గోపాల్ తెలివి**
పదాలకు అర్థాలు తెలుసుకొని ,వాక్య ప్రయోగం చేయగలరు. గుణింత, ద్విత్వ, సంయుక్తాక్షర పదాలను గుర్తించి రాయగలరు.

**3. దేశమును ప్రేమించుమన్నా**
ఏకవచన,బహువచన పదాలను రాయగలరు.

**4. పరివర్తన**
అనుకరణ పదాలను ,నామవాచక పదాలను రాయగలరు.

**5 సత్య మహిమ**
దుర్గాబాయి దేశముఖ్ బాల్యం సంఘటనను చదివి సొంతమాటల్లో చెప్పగలరు.

AP SCERT



https://amaravathiteacher.com